నిజం న్యూస్ ఛానల్లో పని చేయడానికి రిపోర్టర్లు కావలెను. 9848581888

News Voice of Truth

# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 26-03-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 32 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## దేనికైనా సిద్ధంగా ఉన్నా..

తాటిపర్తిలో క్వార్ట్జ్ అక్రమ రవాణా అభియోగాల నేపథ్యంలో వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ పై కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఇప్పటి వరకు తనపై ఆరు కేసులు నమోదయ్యాయని, నిన్న మరో కేసు పెట్టారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుంచే తన గళాన్ని వినిపిస్తున్నానని చెప్పారు. .

### బందూకుల మోతతో దద్దరిల్లుతున్న

# దండకారణ్యం

-మృతుల్లో 25 లక్షల రివార్డు గల మావోయిస్టు

- ఛత్తీస్గఢ్ లో మళ్ళీ ఎన్కౌంటర్
- ఐదుగురు మావోయిస్టులు మృతి?
- భారీగా ఆయుధాలు స్వాధీనం




ఉమ్మడి ఖమ్మం బ్యూరో, (నిజం చెబుతాం):వరుస ఎన్కౌంటర్లతో దండకారణ్యం అట్టుడుకుతోంది.బందూకుల మోతతో మరోమారు భీతావహ వాతావరణం నెలకొంటుంది.ఎన్కౌంటర్ జరిగి సరిగ్గా వారం కాకముందే మరో ఎన్కౌంటర్ జరిగింది వివరాల్లోకి వెళితే చతిస్గడ్ రాష్ట్రం బీజాపూర్, దంతేవాడ నారాయణపూర్ జిల్లాల సరిహద్దుల్లోని అటవీ ప్రాంతంలో భద్రత బలగాలకు మావోయిస్టులకు మధ్య భీకరంగా ఎదురుకాల్పులు జరిగాయి..ఈ ఘటనలో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో 25 లక్షల రివార్డు కలిగిన తెలంగాణకు చెందిన సుధాకర్ అలియాస్ మురళి ఉన్నట్లుగా సమాచారం.మూడు జిల్లాల సరిహద్దుల్లోని అటవీ ప్రాంతంలో భారీ సంఖ్యలో మావోయిస్టులు సమావేశమయ్యారని పక్కా సమాచారం అందుకున్న భద్రత బలగాలు మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. వారిని చూసిన మావోయిస్టులు కాల్పులు ప్రారంభించడంతో భద్రత బలగాలు దీటుగా స్పందించి ఎదురు కాల్పులు జరిపారు. ఈ ఎదురు కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారని అందులో ముగ్గురి మృతదేహాలు సంఘటనా స్థలంలో స్వాధీనం చేసుకున్నామని పోలీసు వర్గాలు తెలిపాయి. ఘటన స్థలంలో ఇన్సాస్, 12 బోర్, 303 రైఫిల్ లతోపాటు భారీగా మందు గుండు సామాగ్రి, దైనందినంగా వాడే సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని వారు తెలిపారు..... ఎన్కౌంటర్ జరిగి ప్రాంతంలో ముమ్మర కూంబింగ్ జరుగుతున్నట్లు పోలీసులు అధికారులు వెల్లడించారు...




### మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్

# అధిష్టానం గ్రీన్ సిగ్నల్

### ఏప్రిల్ 3న తెలంగాణ కొత్త మంత్రుల ప్రమాణం..

నలుగురు కొత్త మంత్రులు ప్రమాణం స్వీకారం చేసే అవకాశం

**ఇద్దరు బీసీలు, రెడ్డి, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మంత్రివర్గంలో చోటు**



**హైదరాబాద్,మార్చి24,(నిజం చెపుతాం) తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. నలుగురు కొత్త మంత్రులు ప్రమాణం స్వీకారం చేయనున్నారు. ఏప్రిల్ 3న వీరి ప్రమాణ స్వీకారోత్సవం ఉంటుందని తెలుస్తోంది. ఇక నలుగురు మంత్రుల్లో ఇద్దరు బీసీలు, రెడ్డి, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మంత్రివర్గంలో చోటు దక్కనున్నట్లు సమాచారం.**



తెలంగాణ కేబినెట్ విస్తరణ దిశగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన 15 నెలల తర్వాత మంత్రివర్గ విస్తరణకు ఆ పార్టీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలుస్తోంది. 2023 డిసెంబర్లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగా... అప్పుడు సీఎం రేవంత్ రెడ్డి, మరో 11 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ కేబినెట్లో గరిష్టంగా 18 మందికి చోటు కల్పించేందుకు వీలు ఉంది. అంటే మరో ఆరుగురికి చోటు కల్పించే అవకాశం ఉంటుంది. ఆ దిశగా ఇప్పటికీ వరకు అడుగులు పడలేదు. గతంలో పలు సందర్భాల్లో కేబినెట్ విస్తరణపై ఊహాగానాలు వినిపించిన ఆ దిశలో అడుగులు పడలేదు.అయితే తాజాగా ఈ విషయంపై కాంగ్రెస్ అధిష్టానం దృష్టిసారించింది. కాంగ్రెస్ అధిష్టానం పిలుపు మేరకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ రెడ్డిలు ఢిల్లీ చేరుకున్నారు. సోమవారం సాయంత్రం ఏఐసీసీ కార్యాలయం ఇందిరా భవన్లో వీరు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్సభలో ప్రతిపక్షనేత రాహుల్గాంధీ, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్లతో సమావేశమయ్యారు.ఈ సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా పాల్గొన్నారు.దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో... మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ కార్యవర్గం కూర్పు, డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ పదవులను భర్తీ చేయడంపై కాంగ్రెస్ అధిష్టానం రాష్ట్ర నేతలతో చర్చించింది. అలాగే రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే, ఎస్సీ వర్గీకరణ బిల్లు, ఇతర అభివృద్ధి ప్రాజెక్టుల గురించి కూడా ఈ సమావేశంలో చర్చించినట్టుగా తెలుస్తోంది.అయితే ప్రధానంగా మంత్రివర్గ విస్తరణపై జరిగిన చర్చ జరిగినట్టుగా తెలుస్తోంది. అయితే ప్రస్తుతం మంత్రివర్గంలో మరో ఆరుగురికి చోటు కల్పించేందుకు అవకాశం ఉండగా... దాదాపు 30 మంది వరకు రేసులో ఉన్నారు. కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, గడ్డం వివేక్, వాకాటి శ్రీహరి ముదిరాజ్, సుదర్శన్ రెడ్డి, విజయశాంతి, బాలు నాయక్, మల్రెడ్డి రంగారెడ్డి, షబ్బీర్ అలీ, అమేర్ అలీ ఖాన్, ఫహీమ్ ఖురేషి, ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్, ప్రేమ్ సాగర్రావు... తదితరులు మంత్రివర్గంలో చోటుపై ఆశలు పెట్టుకున్నారు. ఇందులో చాలా మంది నెలల తరబడి ఢిల్లీలో లాబీయింగ్ చేస్తూ పార్టీ నాయకులకు తమ వాదనను వినిపిస్తున్నారు.

# బలవన్మరణం వద్దు... బతికి సాధించడమే ముద్దు

**టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్**

- బెట్టింగ్ యాప్ బాధితులకు సజ్జనార్ విజ్ఞప్తి
- సమస్య ఏదైనా ఆత్మహత్య పరిష్కారం కాదన్న వీసీ సజ్జనార్
- సమస్య నుంచి ఎలా బయటపడాలో ఆలోచించాలని సూచన
- చనిపోవాలనే ఆలోచన రాకూడదన్న సజ్జనార్



హైదరాబాద్,మార్చి24,(నిజం చెపుతాం) బెట్టింగ్ యాప్ల వ్యవహారంపై టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ స్పందించారు. బెట్టింగ్ యాప్ల బాధితులకు ఆయన ఒక విజ్ఞప్తి చేశారు. సమస్య ఏదైనా ఆత్మహత్య పరిష్కారం కాదని ఆయన అన్నారు. 'బలవన్మరణం వద్దు... బతికి సాధించడమే ముద్దు' అని బెట్టింగ్ యాప్ల బాధితులకు సూచించారు.ఆన్లైన్ బెట్టింగ్ బాధితులు బలవన్మరణాలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. "ఆలోచించండి.. మీరు క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాల వల్ల మీ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎంతటి క్షోభను అనుభవిస్తారో. సమస్య వచ్చినప్పుడు దాని నుంచి ఎలా బయటపడాలో అన్వేషించాలే తప్ప.. చనిపోవాలనే ఆలోచనే రాకూడదు" అని సూచించారు.మనకు ఉన్నది ఒక్కటే జీవితమని, ఏం సాధించినా ఈ జీవితంలోనే అని పేర్కొన్నారు.

### భద్రాద్రి రాములోరి కల్యాణ తలంబ్రాలు ఇంటికి పంపించేందుకు


# సిద్ధమైన తెలంగాణ ఆర్టీసీ

మార్చి24,(నిజం చెపుతాం) భక్తులకు శుభవార్త! పవిత్ర భద్రాద్రి సీతారాముల కల్యాణం తలంబ్రాలను మీ ఇంటికే పంపించేందుకు తెలంగాణ ఆర్టీసీ సిద్ధమైంది. ఏప్రిల్ 6వ తేదీన భద్రాద్రిలో రాములవారి కల్యాణం వైభవంగా జరగనుంది. గత ఏడాది కూడా భక్తులకు తలంబ్రాలను ఇంటికి చేరవేసింది. దేవాదాయ శాఖ సహకారంతో స్వామివారి కల్యాణ తలంబ్రాలను ఈసారి కూడా భక్తుల ఇళ్ల వద్దకు చేర్చే కార్యక్రమానికి టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం చుట్టింది.



# జమిలి ఎన్నికలపై ఏర్పాటైన జేపీసీ గడువు పొడిగింపు

- రాజ్యాంగ సవరణ బిల్లుపై అధ్యయనం చేసేందుకు జేపీసీ ఏర్పాటు
- ఏప్రిల్ 4వ తేదీతో ముగియనున్న జేపీసీ కాలపరిమితి
- గడువు పొడిగిస్తూ తీర్మానం ప్రతిపాదించిన బీజేపీ ఎంపీ పీపీ చౌదరి
- వర్షాకాల సమావేశాల చివరి వారంలో తొలి రోజు వరకు గడువు



న్యూఢిల్లీ,మార్చి24,(నిజం చెపుతాం) జమిలి ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) కాలపరిమితిని పెంచేందుకు లోక్సభ అంగీకరించింది. జమిలి ఎన్నికల కోసం లోక్సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లుపై అధ్యయనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం జేపీసీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. తాజాగా, బీజేపీ ఎంపీ పీపీ చౌదరి ప్రతిపాదించిన గడువు పెంపు తీర్మానానికి సభ ఆమోదం తెలిపింది. రాబోయే వర్షాకాల సమావేశాల చివరి వారంలో తొలి రోజు వరకు గడువును పొడిగించింది.




### డిజిటల్ అరెస్టుల కట్టడికి

# కేంద్రం చర్యలు

**- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

- లోక్ సభలో వెల్లడించిన కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్
- ఇప్పటివరకు 7.81 లక్షల సిమ్ కార్డులు డీయాక్టివేట్
- 83 వేల వాట్సాప్ ఖాతాలు నిలిపివేత
- 2,08,469 ఐఎంఈఐలను బ్లాక్ చేసిన ప్రభుత్వం

డిజిటల్ మోసాలకు అరికట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది

# ప్రసాదంపై జీఎస్టీ మినహాయింపు...



- ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలకు జీఎస్టీ వర్తించబోదని వెల్లడి
- ఆన్లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ/డిజిటల్ పన్నును రద్దు చేయనున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి24,(నిజం చెపుతాం) జీఎస్టీ నుండి ఆలయ ప్రసాదాలను మినహాయిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల సందర్భంగా లోక్సభలో ఆర్థిక బిల్లు 2025పై జరిగిన చర్చలో ఆమె ఈ ప్రకటన చేశారు.ఈ సందర్భంగా ఆమె పలు కీలక విషయాలను వెల్లడించారు. దేవాలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలపై జీఎస్టీ వర్తించదని ఆమె స్పష్టం చేశారు.అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులలో నెలకొన్న అనిశ్చితిని తొలగించే క్రమంలోఆన్లైన్ ప్రకటనలపై విధిస్తున్న ఈక్వలైజేషన్ లెవీ/డిజిటల్ పన్నును రద్దు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. లోక్సభలో ఆర్థిక బిల్లు 2025కి ప్రతిపాదించిన 59 సవరణల్లో ఇది కూడా ఒకటి.

# రుణమాఫీపై దేవుళ్ల మీద ఒట్టేసి మోసం చేశారు

- రైతుబంధు ఇచ్చేందుకు డబ్బులు లేవని చెబుతున్నారని విమర్శ
- హెచ్ఎండీఏలో రూ. 20 వేల కోట్లతో టెండర్లు ఎలా పిలుస్తున్నారని ప్రశ్న

**బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు**



# డిజిటల్ అరెస్టుల కట్టడికి కేంద్రం చర్యలు తీసుకుంటోంది: బండి సంజయ్

డిజిటల్ అరెస్టుల పేరుతో సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారి ఆట కట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం నడుం బిగించింది. ఈ మేరకు తీసుకున్న చర్యల్లో భాగంగా ఫిబ్రవరి 7.81 లక్షల సిమ్ కార్డులను, 83 వేల వాట్సాప్ ఖాతాలను నిలిపివేసినట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ లోక్‌సభలో వెల్లడించారు.నకిలీ పత్రాలతో సిమ్ కార్డులు పొంది డిజిటల్ మోసాలకు పాల్పడుతున్న వారి ఆగడాలను అరికట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని బండి సంజయ్ తెలిపారు. అంతేకాకుండా, 2,08,469 ఐఎమ్ఈఐలను కూడా ప్రభుత్వం నిలిపివేసిందని అన్నారు.ప్రతి ఫోన్‌కు కేటాయించే ప్రత్యేక సంఖ్య ఐఎమ్ఈఐ అని, డిజిటల్ అరెస్టుల కోసం వినియోగిస్తున్న 3,962 స్కైప్ ఐడీలను, 83,668 వాట్సాప్ ఖాతాలను భారత సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ గుర్తించి బ్లాక్ చేసిందని వివరించారు. 2021లో సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఏర్పాటైందని, దీని ద్వారా ఇప్పటివరకు 13.36 లక్షలకు పైగా ఫిర్యాదులు అందాయని, సుమారు రూ. 4,386 కోట్లు కాపాడగలిగామని పేర్కొన్నారు.మహిళలు, చిన్నారులే లక్ష్యంగా జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారించామని బండి సంజయ్ తెలిపారు. డిజిటల్ నేరాలకు సంబంధించి ఫిర్యాదు చేయడానికి సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (%ఫ్త్రజూం://ఙఎఎవతీఙతీఱఎవ.స్త్రశీఱ.ఱఅ%) అందుబాటులో ఉందని, దీని ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారని, సంబంధిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని అధికారులు చర్యలు చేపడతారని వివరించారు.

# శ్రావణ నక్షత్రం సందర్భంగా స్వర్ణగిరిలో గిరి ప్రదక్షణ..







**- భక్తులకు ఏకాదశి శుభాకాంక్షలు తెలిపిన ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు.**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 25(నిజం చెపుతాం)యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజు ఉదయం ఆలయ ప్రధాన ద్వారం అనంతరం స్వామివారి పాదాల వద్ద ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి శ్రవణా నక్షత్రం సందర్భంగా సుమారు 350 మంది భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నామాలను పటిస్తూ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక క్యూ లైన్ ల ద్వారా భక్తులకు దర్శన భాగ్యాన్ని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ,గోపికృష్ణల ఆదేశాల మేరకు ఆలయ సిబ్బంది కల్పించారు. గిరి ప్రదక్షణలో పాల్గొనుచున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా మంచి నీటి సదుపాయాలు మజ్జిగ వంటివి పంపిణీ చేశారు. ఎండల దృశ భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లను ఏర్పాటు చేసినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్నాకర్త మానేపల్లి రామారావు తెలిపారు. భక్తుల దర్శనం అనంతరం స్వామి వారి ఏకాదశి సందర్భంగా లడ్డూ ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

# రుణమాఫీపై దేవుళ్ల మీద ఒట్టేసి మోసం చేశారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అత్తగారిల్లు, ఆయన భూములు ఉన్న ఆమన్‌గల్‌కు రూ. 5 వేల కోట్లతో రోడ్డు ఎలా వేస్తున్నారో చెప్పాలని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. రైతుబంధు ఇచ్చేందుకు డబ్బులు లేవని పదేపదే చెబుతున్నారని, కానీ హెచ్ఎండీఏలో రూ. 20 వేల కోట్లతో టెండర్లు ఎలా పిలుస్తున్నారని ఆయన నిలదీశారు.రుణమాఫీపై దేవుళ్ల మీద ఒట్టేసి ముఖ్యమంత్రి మోసం చేశారని ఆయన విమర్శించారు. అసెంబ్లీలో రుణమాఫీపై ప్రశ్నిస్తే ప్రతిదాడులు, సస్పెన్షన్లు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బయట ప్రశ్నిస్తే పోలీసు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. రుణమాఫీ సహా వివిధ హామీలపై కాంగ్రెస్ నేతలను రైతులు ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు.వడగండ్ల వాన వల్ల రైతులందరూ నష్టపోయారని, వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 30 వేలు నష్టపరిహారం చెల్లించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. శాసనసభను వేదిక చేసుకొని రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# న్యాయవాది ఇజ్రాయిల్ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం

**- న్యాయవాద రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి,**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 25(నిజం చెపుతాం)చంపాపేటలో జరిగిన న్యాయవాది ఇజ్రాయిల్ హత్యను తీవ్రంగా ఖండిస్తు,న్యాయవాద రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. భువనగిరి పట్టణ కేంద్రంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ...న్యాయవాది కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. హత్యలకు పాల్పడుతున్న హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో అనేక మంది న్యాయవాదులు హత్యలకు గురవుతుండడం శోచనీయమని, ఈ విషయంలో ప్రభుత్వాలు సరైన చొరవ చూపకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని తెలిపారు. న్యాయ వాదులందరూ ఐక్యంగా నిలబడి న్యాయవాదుల రక్షణ చట్టం కొరకు పోరాడాలని పిలుపునిచ్చారు. సమస్యలను న్యాయపరంగా ఎదుర్కోవాలని హత్యలు చేయడం పరిష్కారం కాదని పేర్కొన్నారు. న్యాయ వాదుల రక్షణ చట్టం కోసం జరిగే పోరాటంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తుందని తెలిపారు. మంగళవారం రోజు జిల్లా వ్యాప్తంగా భువనగిరి,రామన్నపేట, చౌటుప్పల్,ఆలేరు,గుట్ట, బార్ అసోసియేషన్ తమ విధులను బహిష్కరించి నిరసన లు తెలియజేయడం జరిగిందని వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఐ లు జిల్లా సహాయ కార్యదర్శి,బొల్లేపల్లి కుమార్,సీసా శ్రీనివాస్,సీనియర్ న్యాయవాది జగన్మోహన్ రెడ్డి బొడ్డు కిషన్,సిద్ది రాములు,విద్యాసాగర్ ఎండి నేహాల్,ముద్దసాని చంద్రశేఖర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాయంతో





**- సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నూతన త్రాగునీటి బోరు**

సంస్థాన్ నారాయణపురం,మార్చి25,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తీవ్ర మంచినీటి సమస్య ఏర్పడిన నేపథ్యంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,సహాయంతో నారాయణపురం ఎంపీటీసీ 2 రెండు, పాత ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర మంచినీటి బోరును వేయించారు.ఈ యొక్క మంచినీటి బోరును కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణపురం మండలం మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి,చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,నారాయణపురం మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ్మా,కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు ఉప్పల నాగరాజు,చిలువేరు శంకర్,మారగోని శంకర్,రిపోర్టర్ సింగం కృష్ణ,యశ్వంత్ యాదవ్,పాలకూర్ల స్వామి,పెద్దగోని కృష్ణయ్య,యాదయ్య గ్రామస్తులు,తదితరులు,పాల్గొన్నారు.

# జమస్తాన్ పల్లి లో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో వీధిలైట్లు

**ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు**

మునుగోడు మార్చి 25 (నిజం న్యూస్): మునుగోడు మండలం జమాస్తాన్ పల్లి గ్రామాలలో అలముకుంటోన్న చీకట్లను పారద్రోలి వెలుగునిచ్చేందుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వీధి లేట్లను ఏర్పాటు చేయడం సంతోషకరమని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జమస్తాన్ పల్లి గ్రామంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పంపించిన 28వీధి లైట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏనాడు గ్రామాలలో వీధి లేట్లను ఏర్పాటు చేయలేదని, అందుకు నిదులు కేటాయించకపోవడంతో గ్రామాలన్ని అందకారంలో మునిగాయన్నారు. రాత్రి సమయంలో ప్రజలు బయటకు వెళ్లాలంటే ఇబ్బందులకు గురెయ్యే వారన్నారు. ప్రతి గ్రామానికి ఎమ్మెల్యే వీధి లైట్లు అమర్చడంతో రాత్రి కూడా పట్టపగలాగే ఉందన్నారు. మా గ్రామానికి వీధిలైట్లు ఇచ్చిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి గ్రామస్తులు కృతజతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుగోడు సీనియర్ జర్నలిస్టు జాజుల స్వామి గౌడ్, మాజీ సర్పంచ్ ముంత యాదగిరి, నాయకులు జాజుల శంకర్, అందుగుల భాస్కర్, అందుగుల మారయ్య, తుపాకి పార్వతమ్మ, ముంత గణేష్, పంతంగి వెంకటయ్య,



మంగదుడ్ల నర్సింహ్మా, జాజుల రవి, పగిళ్ల లింగస్వామి, శేఖర్, ముంత లక్ష్మయ్య, జాజుల మారయ్య, ముంత లింగస్వామి, పంతంగి యల్లయ్య, ముంత మారేష్, తదితరులు పాల్గోన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



సంస్థాన్ నారాయణపురం,మార్చి25,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ జరీనా సుల్తానా కు ముఖ్యమంత్రి సహాయనిది నుండి 50,000 యాభై వేల రూపాయలు చెక్కు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సిఫారసుతో మంజూరైనది.ఈ చెక్కు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి,జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారునికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ్మా,కత్తుల లక్ష్మయ్య,నోముల మాధవరెడ్డి,రాచకొండ రమేష్ బాబు,గునిగంటి రాజు,నాతి లక్ష్మణ్,మహ్మద్ ముస్తఫా ఖాన్,మారగోని శంకర్ గౌడ్,ఎండీ షరీఫ్,ఎండీ అర్షద్,ఎండీ ఫయాజ్ ఆలీ ఖాన్,ఎండీ నిజాముద్దీన్,తదితరులు,పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సన్నాహాలు

రాజపేట,మార్చి25(నిజంచెపుతాం) ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ పథకం కింద ఇళ్లు నిర్మించేందుకు సన్నహాలు వేగవంతం చేసింది. రాజపేట మండలం బూరుగుపల్లి గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేయగా. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మండల ప్రత్యేక అధికారి శాంతి నిర్మల బూరుగుపల్లి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులు నిర్మించుకునే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు సంబంధించి లబ్ధిదారులు,మేస్త్రీలకు సలహాలు సూచనలు ఇచ్చి ఇళ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోనాగవేణి, ఎంపీ ఓ కిషన్,పంచాయతీ కార్యదర్శి జ్యోతి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



# పెరటి కోళ్ల పెంపకంతో మహిళలకు ఆర్థిక చేయూత

**-జిల్లా పశువైద్యాధికారి జానయ్య**

రాజపేట,మార్చి25(నిజంచెపుతాం) పెరటి కోళ్ల పెంపకంతో మహిళలు అదనపు ఆదాయం పొంది ఆర్థికాఅభివృద్ధి సాధించవచ్చునని జిల్లా పశువైద్యాధికారి జానయ్య పేర్కొన్నారు. రాజపేట మండలం నెమిల గ్రామంలో మంగళవారం జాతీయ మాంస పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన మహిళల అభ్యున్నతి కోసం ఉచితంగా పెరటి కోళ్లను ఆ సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి. బసవారెడ్డి తో కలసి మహిళలకు పంపిణీ చేశారు. పెరటి కోళ్ల పెంపకం పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు లో డాక్టర్ జానయ్య మాట్లాడుతూ. గ్రామీణ మహిళలు పెరటి కోళ్లను జాగ్రత్తగా పెంచుకొని ఆర్థికంగా ఎదగాలని చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు పోషకాహారంగా మాంసము, గుడ్లు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. 63 మంది మహిళలకు ఒక్కొక్కరికి 20 కోళ్లు, 20 కిలోల దాణ, 20 నీటి తొట్టెలు, 20 దాణ తొట్టెలు ఉచితంగా అందించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు, రాజపేట మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎం. చంద్రారెడ్డి,డాక్టర్ పి.భాస్కర్ పశువైద్య సహాయకులు జి. అశోక్,టి.శ్రీకాంత్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# రిటైర్డ్ ఉద్యోగస్తుల సామూహిక జన్మదిన వేడుక

**ముఖ్య అతిథి... దైద సుందరయ్య ఫౌండేషన్ చైర్మన్**

నకిరేకల్ మార్చి 25 ( నిజం చెపుతాం )నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని మూసి రోడ్డు నందు గల నకిరేకల్ నియోజకవర్గ రిటైర్డ్ ఉద్యోగస్తుల సామూహిక జన్మదిన వేడుకలు పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు వంటల రామలింగం ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక జన్మదిన వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దైద రవీందర్%జుఇ%. ఎమ్మెల్యే దైద సుందరయ్య ఫౌండేషన్ చైర్మన్ ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నిర్మాణ కమిటీ అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘం జిల్లా కార్యదర్శి బాధని లింగయ్య గౌడ్ రిటైర్డ్ %ూజుూ% రవీందర్ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు సోమయ్య సహాయ కార్యదర్శి బిక్షంరెడ్డి ట్రెజరర్ శివకోటి ఆంజనేయులుపోతుల వెంకట్ నారాయణ దేవులపల్లి నరసింహ రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘం మాజీ అధ్యక్షుడు కృష్ణమూర్తి బత్తుల యాదగిరి రెడ్డి శంకర్ రెడ్డి లక్ష్మమ్మ ఎల్లమ్మ నాగయ్య మరియు పెద్ద ఎత్తున రిటైర్డ్ పెన్షన్ దారులు హాజరైనారు



# కృష్ణా జిల్లా బిజెపిలో నాయకత్వం లోటు...

**- ఏవిరి దారి వారిదే**
**- దిక్కుతోచని కార్యకర్తలు**
**- కూటమి వున్నా పట్టులేదు**

మచిలీపట్నం,మార్చి25,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో.అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందాన,కేంద్రంలో అధికారంలో ఉన్నా,గతంలో కంటే కూడా అభిమానుల సంఖ్య పెరిగినా,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వున్నా కూడా ఒక అడుగు ముందుకు ,నాలుగు అడుగులు వెనక్కు అన్న చందాన కృష్ణా జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఆ పార్టీ పరిస్థితి అలాగే ఉంది.రాష్ట్రంలోనే రాజకీయ చైతన్యం కలిగిన కృష్ణా జిల్లాలో భారతీయ జనతా పార్టీ అనుకున్న స్థాయిలో గుర్తింపు రాలేక పోతోంది.అందుకు కారణం నాయకత్వ లోపం అన్నది ఎక్కువ శాతం బిజెపి కార్యకర్తలు అభిప్రాయం.ఇందులో వాస్తవం లేకపోలేదు.రాజకీయ చైతన్యానికి,పోరాట ఉద్యమాలకు,రాష్ట్రంలోనే పేరుగాంచిన జిల్లాగా కృష్ణా జిల్లాకు చక్కటి పేరు ఉంది.అటువంటి జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఆశించిన స్థాయిలో ఫలితాలను రాబట్ట లేకపోతోంది.జిల్లాలో మిగతా ప్రాంతాల పరిస్థితి అటుంచితే,జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో బిజెపి పరిస్థితి అంతంత మాత్రమే.ఆశించిన స్థాయిలో ఆ పార్టీకి అభిమానులు వున్నారు.ముఖ్యంగా కేంద్రంలో ఉన్న నరేంద్రమోడీ నాయకత్వం పట్ల ఇష్టం చూపించే ప్రజానీకానికి కొదవలేదు.పైగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది.ఇటువంటి పరిస్థితిలో పార్టీ నాయకత్వం ఏమిచేయాలి.పార్టీ బలోపేతానికి తగిన చర్యలు చేపట్టాలి. ఒక ప్రక్క కూటమి లోని టిడిపి , జనసేన పార్టీలు కూటమి కార్యక్రమాలను నిర్వహిస్తూనే మరోప్రక్క పార్టీ లను సైతం బలోపేతం చేసుకుంటున్నాయి.స్వతాహా టిడిపి బలోపేతం కలిగిన పార్టీ.జెనసేనకు సైతం మంచి స్థాయిలో కార్యకర్తలు కలిగిన పార్టీ.కానీ చిక్కల్లా బిజెపి పార్టీ గురించే.పేరుకి జిల్లాకేంద్రం అయినప్పటికీ, పార్టీ తగిన స్థాయిలో మచిలీపట్నంలో బలోపేతం కాలేక పోతోంది.దశాబ్దాల తరబడి ఇదే సమస్యను పార్టీ ఎదుర్కొంటోంది.అందుకు పార్టీకి సరైన నాయకత్వం లేకపోవటం.పట్టణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కూటమి లోని టిడిపి,జేనసేనా పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు చురుకుగా పాల్గొంటున్నారు.ఐతే మరోప్రక్క బిజెపి నాయకులు, కార్యకర్తలు మాత్రం కానరావటంలేదు.ఎప్పుడన్నా అరకొర కార్యక్రమాల్లో మాత్రం పాల్గొని మమ అని పించేస్తున్నారు.ఈ విషయంలో పార్టీ కార్యకర్తలు తీవ్ర అసం తృప్తి వ్యక్తం చేస్తున్నారు.అసలు మాకు మార్గ నిర్దేశం చేసే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నదే నాయకులు కొద్దిమంది మంది.వీరిలో గ్రూపు తగాదాలు మస్తు.సరే ఏపార్టీ లోనైన గ్రూపు రాజకీయాలు సర్వసాధారణం .అది బిజెపికి కూడా వర్తిస్తుంది.సమస్య ఏమిటంటే నాయకులు గా వున్న వాళ్ళు పార్టీ కోసం తమ సమయాన్ని కేటాయించడం లేదన్నది కార్యకర్తల భావన.ఎవరి వృత్తులు వారివి,ఎవరి ఉద్యోగాలు వారివి.దీనిని కాదనలేని సత్యం.కానీ పార్టీనికుడా పట్టించుకోవాలి కదా అని సామాన్య కార్యకర్తల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. అంటీ ముట్టనట్లుగా పార్టీ కోసం నాయకులు పని చేస్తున్నారన్న ది కార్యకర్తల ఆరోపణ.నియోజకవర్గ సమావేశాలు పెట్టీ ఎన్ని రోజులు అయ్యింది అని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు.ఎవరికి వారే యమునాతీరే అన్నచందాన పార్టీ నాయకులు వ్యవహరిస్తుండటం పట్ల కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పైగా కొన్ని నెలల క్రితం ఎంతో కీలకమైన ముడా చైర్మన్ పదవి అనూహ్యంగా బిజెపికి కేటాయించారు.ఇది పార్టీ పరంగా ఎంతో సంతో శించాల్సిందే.కానీ సమస్య ఇక్కడే తలెత్తింది.ఈ పదవి స్థానిక నాయకుల్లో ఎవరికీ వరించలేదు.గుడివాడ నియోజిక వర్గానికి చెందిన బిజెపి నాయకుడికి పార్టీ కట్ట బెట్టడంతో మచిలీపట్నం కు చెందిన నాయకులు భగ్గుమన్నారు.ఇక్కడ నాయకులు గొడ్డు పోయారా అని బహిరంగంగానే తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.పదవి బయట వ్యక్తులకు పోవటంతో స్థానిక నాయకులు అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారు.పైగా మూడా చైర్మన్ పదవీ స్వీకారానికి స్థానిక పార్టీ ఉన్న ఇద్దరు కీలక నాయకులు డుమ్మా కొట్టడం విశేషం.దానికి తోడు పార్టీ కోసం కాకుండా ఎవరికి వారు తమ వ్యాపారాలు చేసుకుంటూ ,అప్పుడప్పుడు మాత్రం పార్టీ కార్యక్రమాల్లో మాత్రం తళుక్కుమని మెరిసి వెళ్లిపోతున్నారు. ఒక నాయకుడు అయితే ' నాకు వినపడదు,నాకు కనపడదు ' అంటూ ఇటీవల కాలంలో తన సొంత వ్యాపారాల కే ఎక్కువ సమయం కేటాయిస్తున్నాడు.ఇతనే మొన్నటివరకు కొద్దో గొప్పో పార్టీ కార్యకర్తకు అందుబాటులో వుండే వ్యక్తి.అటువంటి వ్యక్తి సైతం ఇప్పుడు తన సొంత వ్యాపారాల కే పరిమితం అయిపోయాడు.దీనితో కార్యకర్తలకు సరైన నాయకత్వం లేకుండా పోయింది.దిక్కు తోచని స్థితిలో ప్రస్తుతం కార్యకర్తలు వున్నారు.అధిష్టానం అన్నా పట్టించుకోని పార్టీని బ్రతికించాలని,కార్యకర్తలకు అండగా ఉండాలని కోరుతున్నారు.జిల్లా కేంద్రంలోనే పార్టీ పరిస్థితి ఇలా ఉంటే మిగతా ప్రాంతాలలో ఏ విధంగా వుంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బహిరంగ విచారణ

**- మండల పరిషత్ అభివృద్ధి - ఎస్ పి. వెంకన్న**

డిండి (గుండ్ల పల్లి) మార్చి 25 నిజం చెపుతాం న్యూస్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా డిండి మండల పరిధిలోని 38 గ్రామ పంచాయతీల పరిధిలో 1-4-2023 నుండి 31-4-2024వరకు జరిగిన ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ విభాగం ఆధ్వర్యంలో 27-03-2025 గురువారము రోజున ప్రజావేధికలో బహిరంగ విచారణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ప్రోగ్రాం అధికారి) ఎస్పీ వెంకన్న ఒకప్రకటనలో తెలియ జేశారు.తేది17-03-2025 నుండి 26-03- 2025 వరకు 14వవిడత సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నారని , మండల వ్యాప్తంగా చేపట్టిన పనులపై వేతన చెల్లింపు తేది 27-03-2025న ఉదయం 10 గ%శీ%టలకు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రజావేధికలో బహిరంగ విచారణ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.ప్రజాప్రతినిధులు ,అధికారులు వివిధ గ్రామాల లబ్ధిదారులు సకాలంలోహాజరు కాగలరని ప్రోగ్రాం అధికారి (ఎంపిడిఓ)కోరారు.

## దాశవ్వకు పింఛన్ ఇప్పించేందుకు అధికారులు కృషి చేయాలి

**- స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్**



సంస్థాన్ నారాయణపురం,మార్చి25,(నిజం చెపుతాం)సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన వృద్ధురాలు దాశవ్వ ఆరోగ్యం బాగాలేక 3 మూడు నెలల పాటు వృద్ధాప్య పింఛన్ తీసుకోలేదు.దీంతో గత సంవత్సరం ఆగస్టు నుండి 8 ఎనిమిది నెలలపాటు వృద్ధాప్య పింఛన్ నిలిచిపోయింది.పింఛన్ రాకపోవడంతో వృద్ధురాలు దాశవ్వ తీవ్ర ఇబ్బందులు పడుతుంది.విషయం తెలుసుకున్న స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ దాశవ్వకు రూ.5,000 ఐదు వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం, ఉప్పల శ్రీను,రాసాల వెంకటేష్,పేర రమేష్,తదితరులు,పాల్గొన్నారు.

## మున్సిపల్ హై స్కూల్ భవన పనులు వెంటనే ప్రారంభించాలి



బాపట్ల ఎమ్మెల్యే. బాపట్ల ( నిజం చెపుతాం)బాపట్ల జిల్లా, బాపట్ల పట్టణములో మున్సిపల్ హై స్కూల్ లో తరగతి భవనాలను పరిశీలించి త్వరలో పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు . ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ డిప్యూటీ కలెక్టర్ నాగి రెడ్డి, ప్రదాన ఉపాధ్యాయురాలు రాజేశ్వరి, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేయండి...

**- కేంద్ర ప్రభుత్వానికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి.**
**- లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు నివేదిక సమర్పించిన ఎంపీ మహేష్ కుమార్**



నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (ఏలూరు): ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి కీలకమైన రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేయాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పార్లమెంటు సమావేశాల సందర్భంగా లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు మంగళవారం అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదిక సమర్పించారు. భద్రాచలం - కొవ్వూరు బ్రాడ్ గేజ్ లైన్ (సత్తుపల్లి మార్గంగా) నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని.. గుడివాడ జంక్షన్ - నూజివీడు - మధిర కొత్త రైల్వే లైన్ (నూజివీడు పట్టణం, విస్సన్నపేట మార్గంగా) నిర్మాణం.. నూజివీడు రైల్వే స్టేషన్ అభివృద్ధికి నిధుల విడుదల %-% ముఖ్యంగా ప్రయాణీకుల నిరీక్షణ గదులు, మండపాలు, మరుగుదొడ్లు, ఎత్తు లిఫ్టులు, కూర్చునే బెంచీలు మరియు 24 గంటల టికెటింగ్ కౌంటర్ ఏర్పాటు.. ఏలూరు పట్టణంలో ప్రస్తుతం ఉన్న గేట్లు కారణంగా ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నందున ఎన్.హెచ్-16 పై రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణం.. ప్రధాన రైల్వే స్టేషన్లలో కోవిడ్ సమయంలో ఉన్న రైళ్ల హాల్ట్‌లను పునరుద్ధరించడం, ముఖ్యంగా పల్లేవాడ హాల్ట్, నూజివీడు స్టేషన్‌లకు మరింత ఎక్కువ స్టాప్‌లను కేటాయించాలని ఎంపీ మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.అమృత్ భారత్ స్టేషన్ ప్రాజెక్ట్ కింద ఆంధ్రప్రదేశ్‌లో 73 రైల్వే స్టేషన్లు అభివృద్ధికి ఎంపిక చేసి, వీటి పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, అలాగే రైల్వే వ్యవస్థ ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని, ఏలూరు వ్యవసాయ కేంద్రంగా ఉన్నందున రవాణా సౌకర్యాలు మెరుగుపడితే రైతులకు ప్రయోజనం చేకూరుతుందని, వ్యవసాయ ఉత్పత్తులను తక్కువ ఖర్చుతో త్వరగా మార్కెట్‌కు తరలించి గిట్టుబాటు ధర పొందడానికి వీలుందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. నేషనల్ రైల్ ప్లాన్' కింద 2030 నాటికి భారత రైల్వేలను 'భవిష్యత్ సిద్ధంగా' ఉంచే లక్ష్యంతో చేపట్టిన సంస్కరణలు దేశానికి మెరుగైన కనెక్టివిటీని అందించడంతో పాటు ఆర్థిక వృద్ధి, పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు అత్యంత కీలకమైన పరిణామం అని, రాష్ట్రంలోని పారిశ్రామిక, వ్యవసాయ రంగాలకు మరింత ఉపకరిస్తుందని, ముఖ్యంగా వాల్తేరు డివిజన్‌ను కొత్త జోన్‌లో భాగంగా కొనసాగించాలని తీసుకున్న నిర్ణయం రవాణా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చడంలో సహాయపడుతుందని, గత పది సంవత్సరాలుగా ప్రజలు ఎంతగానో ఎదురు చూసిన ఈ డిమాండ్ నెరవేర్చి, ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల స్వప్నం సహకారం చేసినందుకు ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మరొక ముఖ్యమైన ప్రాజెక్ట్ అమరావతి రైల్వే లైన్ మంజూరు చేయడం వల్ల రాష్ట్ర రాజధాని అమరావతిని దేశవ్యాప్తంగా ప్రముఖ నగరాలు, సముద్ర తీర ప్రాంతాలతో అనుసంధానిస్తుందని, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడంతో పాటు, పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడుతుందని ఎంపీ మహేష్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు రైల్వే వ్యవస్థ వెన్నెముకవంటిదని, దేశ వ్యాప్తంగా సరుకులు రవాణా, ప్రయాణికులను సమర్థవంతంగా తరలించే కీలక వ్యవస్థగా ఉన్న రైల్వే ప్రాముఖ్యతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు విస్తృత చర్యలు చేపట్టడాన్ని తాను స్వాగతిస్తున్నట్లు ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌లో భారతీయ రైల్వేలకు రూ. 2,55,445 కోట్లు కేటాయించడం చారిత్రాత్మక నిర్ణయమని, రైల్వే వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే కేంద్ర ప్రభుత్వం నిబద్ధతకు అద్దం పడుతుందని ఎంపీ మహేష్ కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## జార్జియా నేషనల్ యూనివర్సిటీతో ఏపి ప్రభుత్వం ఒప్పందం




**- 1300 కోట్లతో అమరావతిలో ఇంటర్నేషనల్ యూనివర్శిటీ ఏర్పాటు.**

నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (అమరావతి): మరావతిలో ప్రతిష్ఠాత్మక ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఏర్పాటుకు జార్జియా నేషనల్ యూనివర్సిటీ (జఎన్ యు) ముందుకొచ్చింది. ఈ మేరకు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో జార్జియన్ నేషనల్ యూనివర్సిటీతో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుంది. ఉండవల్లిలోని నివాసంలో జరిగిన కార్యక్రమంలో జీఎన్.యూ, ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం అమరావతిలో ఇంటర్నేషనల్ యూనివర్సిటీ స్థాపించడానికి జీఎన్.యు సుమారు రూ.1,300 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఈ ఒప్పందంతో 500 మందికి ఉపాధి లభించే అవకాశం ఉంది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. జిఎన్.యుతో ఒప్పందం రాష్ట్ర విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యను అందించడంతో పాటు ఏపీ విద్యారంగాన్ని ప్రపంచ పటంలో నిలిపేందుకు దోహదపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో విద్యా ప్రమాణాలను పెంచడమే కాకుండా, ప్రపంచ ఉద్యోగ మార్కెట్లో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు అందుతాయని తెలిపారు. ఏపీ విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దాలన్న తమ ప్రభుత్వ చిత్తశుద్ధి, నిబద్ధతకు ఈ ఒప్పందం నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

# 107 మంది బాలికలకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ స్కాలర్షిప్స్ అందించింది...

**- మహిళా సాధికారత కోసం, తమ దార్శనికతను మరింత బలోపేతం చేస్తూ, 107 మంది బాలికలకు స్కాలర్షిప్స్ ప్రకటించిన మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ షోరూము కాకినాడ...**






కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)మార్చి 25 : -కాకినాడ జిల్లా కాకినాడ స్థానిక దేవాలయం విధి నందు ప్రముఖ భారత వ్యాపార సంస్థ, విభిన్న వ్యాపారాల సమ్మేళనం, మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ యొక్క మాతృ సంస్థ మలబార్ గ్రూప్, 2024-2025 విద్యా సంవత్సరానికి, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కాకినాడ షోరూమ్ నందు బాలికలకు విద్యా స్కాలర్షిప్లను పంపిణీ చేసింది. ఈ ప్రోగ్రాం బాలికల విద్యకు మద్దతు ఇవ్వడంలో మలబార్ గ్రూపు యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ సిటీ శాసనసభ్యులు గౌరవ శ్రీ వనమాడి వెంకటేశ్వరరావు గారు మరియు శ్రీ జి జి కే నూకరాజు గారు డిస్టిక్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గారు, షోరూం హెడ్ మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్, శ్రీ ఉండమట్ల సాయి శ్రీకాంత్ గారు, కాకినాడ షోరూమ్ పరిధిలోగల వివిధ కాలేజీ ప్రిన్సిపల్స్ మరియు అధ్యాపక బృందం వారి సిబ్బంది మరియు మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ యొక్క ఇతర మేనేజ్ మెంట్ టీమ్ సభ్యులు, కస్టమర్లు, శ్రేయోభిలాషులు మరియు విద్యార్థులు మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ ఏడాది భారతదేశ వ్యాప్తంగా 21,000 మంది బాలికల విద్యకు మద్దతుగా ₹16 కోట్ల రూపాయలను కేటాయించారు. ఆంధ్ర రాష్ట్రంలోని 142 కళాశాలల్లో చదువుతున్న 1,928 మంది బాలికల విద్యకు మద్దతుగా ఆంధ్ర రాష్ట్రంలో ఈ స్కాలర్షిప్ కార్యక్రమానికి గాను రూ 1.67 కోట్లు కేటాయించింది. వీరిలో కాకినాడ షోరూంకు చెందిన 107 మంది విద్యార్థులు, ₹10లక్షల రూపాయల విలువగల స్కాలర్షిప్లు మంగళవారం కాకినాడ షోరూమ్ నందు అందుకున్నారు. మలబార్ గ్రూప్ చైర్మన్ శ్రీ ఎం.పి. అహమ్మద్ ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ, "ఈ ప్రపంచాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన సాధనం విద్య.



విద్యావకాశాలను విస్తృతం చేయడం మరియు జీవితాలను మార్చడం అనే మలబార్ గ్రూప్ యొక్క బలమైన నమ్మకానికి ప్రత్యక్ష నిదర్శనం మా స్కాలర్షిప్ ప్రోగ్రామ్. సమాజంలో యువతులకు ఉన్న అడ్డంకులను తొలగించడానికి మేము కట్టుబడి ఉన్నాము, తద్వారా వారు తమ విద్యావకాశాలను మెరుగుపరుచుకుని, తమ ఆకాంక్షలను నెరవేర్చుకుంటారు మరియు సమాజానికి అర్థవంతంగా ఉపయోగపడతారు." అన్నారు.మలబార్ గ్రూప్ ప్రారంభించినప్పటి నుండి, తమ సామాజిక సంక్షేమ కార్యకలాపాల ద్వారా సమ్మిళిత వృద్ధికి బలమైన నిబద్ధతను ప్రదర్శించింది. ఈ ప్రయత్నాలను రూపొందించడానికి మరియు విస్తరించడానికి, 1999 సంవత్సరంలో మలబార్ ఛారిటబుల్ ట్రస్ట్ (%వీఙ%) ప్రారంభించబడింది. మలబార్ గ్రూపు లాభాలలో 5% విద్య, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ మరియు పేదరిక నిర్మూలన వంటి సామాజిక సేవా కార్యక్రమాలకు కేటాయిస్తుంది. ముఖ్యంగా సమాజంలో అట్టడుగు వర్గాల సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించింది.2007లో ప్రారంభించబడిన 'మలబార్ నేషనల్ స్కాలర్షిప్ ప్రోగ్రామ్' మలబార్ గ్రూపు సామాజిక సేవా కార్యక్రమాల్లో ఒక ముఖ్య చొరవగా నిలుస్తుంది. ఇప్పటి వరకు, భారతదేశ వ్యాప్తంగా 95,000 మందికి పైబడి బాలికలకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా ఈ కార్యక్రమంలో ₹60 కోట్ల రూపాయలు వెచ్చించారు. ఆంధ్ర రాష్ట్రంలో 13,700 మంది విద్యార్థినులకు ఆర్థిక సహాయం అందించడానికి రూ. 6.29 కోట్ల రూపాయిలు వెచ్చించారు. బాలికల విద్యపై దృష్టి సారించడం ద్వారా, కేవలం వ్యక్తులను మాత్రమే కాకుండా మొత్తం సమాజాన్ని ప్రగతి పథంలో నడిపించమే లక్ష్యంగా పనిచేస్తుంది, భావితరాలకు సామాజిక మరియు ఆర్థిక పురోగతికి సాధనాలు ఉండేలా కృషి చేస్తుందని తెలిపారు.

# జిల్లా పోలీసులకు ఉగాది పురస్కారాలు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

**- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా(ఐపీఎస్)**




నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (అనకాపల్లి జిల్లా): ఉగాది పండుగను పురస్కరించుకుని, అనకాపల్లి జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వర్తిస్తున్న ప్రతిభావంతమైన పోలీసు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం పోలీసు సేవా పతకాలను ప్రకటించింది. ఈ సందర్భంగా, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా (ఐపిఎస్) పతకాలు అందుకున్న పోలీసు అధికారులను అభినందిస్తూ, వారి సేవలను ప్రశంసించారు. జిల్లా పోలీసు శాఖలోని వివిధ విభాగాల్లో విశేష సేవలందించిన 8 మంది పోలీసు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పతకం మరియు సేవా పతకాలు ప్రకటించింది. జిల్లా పోలీసు విభాగం పంపిన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం, క్రింది అధికారులకు ఈ గౌరవాన్ని అందజేసింది. బి.శ్రీనివాసరావు (ఏఎస్ఐ) అనకాపల్లి స్పెషల్ బ్రాంచ్ ఉత్తమ సేవా పథకం అందుకోగా,ఎల్.మన్మధరావు (రిజర్వ్ ఇన్స్పెక్టర్) ఆర్మ్డ్ రిజర్వ్, కె.భోజరాజు (ఏఆర్ఎస్ఐ) ఆర్మ్డ్ రిజర్వ్,కె.జె.ఐ.జి.ప్రదీప్ కుమార్ (ఏఎస్ఐ) అనకాపల్లి సిసిఎస్ పోలీస్ స్టేషన్, పి.సత్యనారాయణ (హెడ్ కానిస్టేబుల్)అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్, వై.ఆనందరావు (హెడ్ కానిస్టేబుల్) ఏ.ఆర్,ఈ.తవిటి నాయుడు (కానిస్టేబుల్)ఏ.ఆర్, ఆర్.రమణ (కానిస్టేబుల్) నర్సీపట్నం రూరల్ పోలీస్ అధికారులకు సేవా పథకాలను అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ, ఈ గౌరవప్రదమైన పురస్కారాలు అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ ప్రతిష్ఠను రాష్ట్ర స్థాయిలో మరింత ఉన్నతంగా నిలిపాయన్నారు. పురస్కారాలు అందుకున్న ప్రతి ఒక్కరూ ఇదే కర్తవ్యపరమైన ఉత్సాహంతో పని చేసి, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలను అందించాలని పేర్కొన్నారు. పోలీసు శాఖలో నిరంతరం నిబద్ధతతో పని చేస్తున్న ప్రతి పోలీసు అధికారికి ఇది ప్రేరణగా మారుతుందని, భవిష్యత్తులో మరింత మంది ఉత్తమ సేవలందించి పురస్కారాలు అందుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.

## మూలకారణం అన్వేషి%శీ%నచిప్పుడు మాత్రమే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది:అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి మార్చి 25 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో జరుగుతున్న క్యాన్సర్ ఇంటింటికి సర్వే పై అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాత్రికేయుల సమావేశ%శీ%లో మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి బ్లడ్ శాంపిల్స్ సేకరించాలని.దాని బట్టి ముందుకు వెళ్లాలని.3 నెలల తరవాత కూడా ఇప్పుడు టెస్టుల చేసిన వారికి మళ్ళీ చేస్తే కానీ క్యాన్సర్ నిర్ధారణ అవదని .పూణే నుండి సైంటిస్ట్ లు జల కాలుష్యం,వాయు కాలుష్యం సంబంధించిన పరీక్షలను నిర్వహిస్తారని.రాత్రి సమయంలో పోలీయూటెడ్ గ్యాస్ వదలడం వల్ల రైతుల పొలాలు నాశనం అవుతున్నాయని రైతులు అంటున్నారని. అన్ని శాఖల అధికారులు అప్రమత్తం అయ్యారని.డోర్ టూ డోర్ విచారణ చెయ్యాలన్నారు.అనుమానం ఉన్న వారిని మాత్రమే కాకుండా గ్రామంలో ప్రతి ఒక్కరి నుండి బ్లడ్ శాంపిల్స్ తీసుకుని ప్రతి ఒక్కరికి క్యాన్సర్ పరీక్షలు నిర్వహించాలని తెలియజేశారు

# బిక్కవోలు మండల ప్రజాపరిషత్ సర్వ సభ్య సమావేశం

**- సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి**

నిజం న్యూస్ బిక్కవోలు మండలం ప్రతినిధి మార్చి 25 తూర్పుగోదావరి జిల్లాబిక్కవోలు మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయమునందు మండల అధ్యక్షులు బుద్దాల కన్నారావు అధ్యక్షతన సర్వ సభ్య సమావేశ నిర్వహించడమైనది. ఈ సమావేశంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశము నందు 2024-25 ఆర్థిక సంవత్సర సవరణ బడ్జెట్ 2025-26 అంచనా బడ్జెట్ ఆదాయం 34,84,20,000 రూపాయలు, వ్యయం 34,82,50,000 రూపాయలు , మిగులు బడ్జెట్ 1,70,000 రూపాయల పై సమీక్ష జరిగినది.ఈ బడ్జెట్ ను ఎం.పి.టి.సి సభ్యులు అందరు ఆమోదించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులతో మండలంలోని సమస్యలపై చర్చి%శీ%చి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది.అదే విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9నెలల కాలంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించి,మండలం అభివృద్ధి విషయంలో పార్టీలకి అతీతంగా అందరూ సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో అగ్రికల్చర్ ఎ.డి శ్రీ డి.వి.కృష్ణ,మండల అధ్యక్షులు బుద్దాల కన్నారావు, ఉప అధ్యక్షులు.పెంకె మంగయ్యమ్మ, పరిపాలన అధికారి.వి.డి రత్నకుమార్. ఇన్ చార్జ్ తాసిల్దారు మరియు మండల స్థాయి అధికారులు,ఎం.పి.టి.సి సభ్యులు, సర్పంచ్లు పాల్గొన్నారు.




## అనపర్తి శ్రీ చైతన్య స్కూల్లో గ్రాడ్యుయేషన్



తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మార్చి 25 నిజం చెప్తా న్యూస్ శ్రీ చైతన్య స్కూల్లో ఈరోజు (మంగళవారం)గ్రాడ్యుయేషన్ సంబరాలు అద్భుతంగా జరిగాయి . ప్రీ ప్రైమరీ నుండి ప్రైమరీకి అనగా యు కె జి నుండి ఫస్ట్ క్లాస్ కి వెళ్తున్న విద్యార్థులకు ప్రైమరీ నుండి హై స్కూల్ కి అనగా 5వ క్లాస్ నుండి 6వ క్లాస్ కు వెళ్తున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సంబరాలు జరిగాయి.విద్యార్థులకు ఫస్ట్ క్లాస్ లో ఉన్న లెసన్స్ మరియు సిక్స్త్ క్లాస్ లో వచ్చే లెసన్స్ ఎలా ఉంటాయి అనేది అద్భుతంగా వివరించి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టా ,సర్టిఫికెట్ మరియు గోల్డ్ మెడల్ ఇచ్చి వారిని వారి తల్లిదండ్రుల సమక్షంలో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ అరుణ, ప్రైమరీ ఇన్చార్జ్ విష్ణుప్రియ, హైస్కూల్ డీన్ రాజు, ప్రిన్సిపాల్ వి.ఎన్ .రత్నాజీ, మరియు టీచర్స్, సిబ్బంది అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పెద్దల సమక్షంలో చాలా అద్భుతంగా జయప్రదంగా జరిగింది.

# ఆకలి అన్న వారికీ లేదు అనకుండా అన్నం పెట్టిన అమ్మ డొక్కా సీతమ్మ...

**- పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో తుమ్మలపల్లి రమేష్ సొంత ఖర్చులతో నిర్విఘ్నం గా జగ్గంపేట లో డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహణ**

కాకినాడ జిల్లా జగ్గంపేట నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 25:- ప్రతి మంగళవారం జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో పాత పోలీస్ స్టేషన్ వద్ద డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు . %శ్రీ%ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. పేదలు, ఇతర ప్రాంతాల నుంచి జగ్గంపేట పని మీద వచ్చే వారు, చిన్న చిన్న వ్యాపారులు ఇక్కడ అన్నం స్వీకరించడం జరుగుతుంది. ఈరోజు డొక్కా సీతమ్మ కాంటీన్ కి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యి స్వయం గా పేదలకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి జగ్గంపేట టౌన్ లో సొంత ఖర్చులతో ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో సూరంపాలెం బాలు,రాజనాల శ్రీను,ఉలిసి ఐరాజు,మాదారపు వీరబాబు,బొడ్డుకొండ వెంకటరమణ, కురుమల్ల నాగేశ్వరావు,



కనకరాజు, అడబాల వీరబాబు,గంధం శ్రీనివాస్, డ్రిల్ గోకేడ రమణ, డ్రిల్ మాస్టారు ఇతర నాయకులు పాల్గొన్నారు

## కాకినాడ పాల వర్తక సంక్షేమ నూతన కార్యవర్గం..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 25 :-శాసనసభ్యులు వనమాడి కొండబాబు ను మర్యాదపూర్వకంగా కలిసిన కాకినాడ పాలవర్తక సంక్షేమ నూతన కార్యవర్గం నూతనంగా ఎన్నుకోబడిన కాకినాడ చిన్న తరహా పాలవర్తక సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం మంగళవారం శాసనసభ్యులు వనమాడి కొండబాబు ని మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు వనమాడి కొండబాబు నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెమ్మనబోయిన సాయిరాం, వైస్ ప్రెసిడెంట్ సూరంపూడి కృష్ణ, సెక్రటరీ కాళ్ల సూర్యరావు, జాయింట్ సెక్రెటరీ మహాదాసు శ్రీను, ట్రెజరర్ వాసంశెట్టి భాస్కరరావు, కళ్యాణపు శ్రీను, జ్యోతుల సముద్రం, వంగులపూడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థినికి అండగా ఎమ్మెల్యే బత్తుల...

**- ఆడబిడ్డకు అన్యాయం జరిగితే సహించేది లేదు.**
**- న్యాయం జరిగే వరకు ఒక ఆడబిడ్డ తండ్రిగా ఆ కుటుంబానికి తోడుగా ఉంటాను..**
**- ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ**





ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నిజం బ్యూరో( రామరాజు) మార్చి 25 :-వికాస్ కాలేజీ నందు వైద్య విద్యా కోర్సు చదువుతున్న విద్యార్థిని ఆర్థిక పరిస్థితి దృష్ట్యా రాజమండ్రిలోని ఒక ప్రముఖ ప్రైవేట్ హాస్పిటల్ లో పార్ట్ టైం జాబ్ చేసుకుంటూ చదువుకుంటుంది..రెండు రోజుల క్రితం ఈ విద్యార్థిని ఆత్మహత్యా ప్రయత్నం చేసింది.. విషయం తెలుసుకున్న ఆమె కుటుంబసభ్యులతో పాటు, తోటి విద్యార్థిని విద్యార్థులు ఆ ప్రైవేట్ ఆసుపత్రి ఎదుట మంగళవారం ఆందోళనకు దిగారు...దీనికి కారణమైన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ ధర్నాకు దిగారు.. విషయం తెలుసుకున్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ గారు హుటా హుటిన ఆసుపత్రికి చేరుకున్నారు. ఆసుపత్రిలోని వైద్యులతో మాట్లాడి ప్రస్తుత ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు..%×జఖ% లో ఉన్న ఆమె పరిస్థితి సీరియస్ గా ఉందని వైద్యులు తెలియజేసారు..ఈ సందర్భంగా ఆమెకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే వైద్య నిపుణులను విజ్ఞప్తి చేసారు. అనంతరం ఆందోళన చేస్తున్న విద్యార్థులు, కుటుంబసభ్యుల వద్దకు విచ్చేసి వారికి సంఘీభావం ప్రకటించారు. ఒక వైద్య విద్యార్థిని విషయంలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమన్నారు.. ఈమె ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించడానికి కారణమైన వాళ్ళని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.. ఆ మేరకు ఒక ఎమ్మెల్యేగా తన వంతు కృషి చేస్తానని ఆడబిడ్డకు అన్యాయం జరిగితే సహించే ప్రసక్తే లేదని వారికి మాట ఇచ్చారు.. పోలీస్ డిపార్ట్మెంట్ వారిని 24 గంటలు లోపు నిందితులను పట్టుకోవాలని ఆదేశించామన్నారు... అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైద్య విద్యార్థిని ఆత్మహత్యా ప్రయత్నం చేసుకోవడం చాలా బాధాకరమన్నారు... ఆ యువతి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం ఆందోళనకరంగా ఉందని వైద్యులు వెల్లడించినట్లు తెలిపారు. దీని వెనుక ఎవరున్నారనేది తక్షణమే విచారణ చేసి వారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపించే వరకు వదిలేది లేదన్నారు.. ఈ ప్రభుత్వం ఆడబిడ్డలకు, మహిళలలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. పోలీస్ లు కూడా త్వరితగతిన ఈ కేసు దర్యాప్తు నిర్వహించాలని వారికి తెలియజేయడం జరిగిందన్నారు.. అలాగే ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, ఉపముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తానన్నారు. దీని వెనుక ఉన్న దోషులను ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే బత్తుల స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ప్రజా సమస్యల స్పందన కై సిపిఐ రాజకీయ ప్రచార జాత




## ౧-వందేళ్లుచరిత్ర గల పార్టీ సిపిఐ



కాకినాడ, మార్చి 25 (నిజం ప్రతినిధి): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కాకినాడ జిల్లా కౌన్సిల్ విస్తృతస్థాయి సమావేశం కాకినాడలో స్థానిక ఎస్ టి వి భవన్లో మంగళవారం ఉదయం జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్ది రెడ్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ దేగ ప్రభాకర్ రావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు లు హాజరయ్యారు. ప్రభాకర్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యల స్పందనకై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి నుండి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి వరకు రాజకీయ ప్రచార జాతలను ప్రారంభించాలని పిలుపునిచ్చిందని ప్రభాకర్ రావు అన్నారు. ఈ పిలుపులో భాగంగా కాకినాడ జిల్లాలో రాజకీయ ప్రచార జాతను ప్రజా సమస్యల స్పందన కై త్వరలో ప్రారంభిస్తామని అన్నారు, వందేళ్ళ చరిత్ర గల పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని కమ్యూనిస్టు పార్టీలో పేద ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నదని, దున్నేవాడికే భూమిని, రాజ్య ఆభరణాల రద్దని, బ్యాంకులను జాతీయకరణం చేయాలని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునాదికి కమ్యూనిస్టు పార్టీ కీలకపాత్రహించిందని, అనేక భూ పోరాటాలు చేసిన ఘనమైన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉన్నదని ఆయన అన్నారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాల అందరికీ ఇళ్ల స్థలాల లబ్ధి చేకూర్చే విధంగా ఇప్పటికీ ఇళ్ల స్థలాలపై అప్లికేషన్లు నమోదు చేయిస్తుందని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు భూమి అర్బన్ ప్రాంతంలో రెండు సెంట్లు భూమి ఇల్లు నిర్మించేందుకు ఐదు లక్షల రూపాయల లోన్లు తక్షణమే మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు. తాటిపాక మధు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కు ప్రజాసంఘాలు పట్టుకొమ్మలాంటివని, జాతీయ మహాసభలు, రాష్ట్ర మహాసభలు త్వరలో జరగనున్నాయని, దాని ముందు శాఖ మహాసభలు, మండల మహాసభలు, జిల్లా మహాసభలు జరుపుకోవాలని ఆయన అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ప్రజల ఆదరణ పార్టీ అని ఈ పార్టీను ప్రజలే బ్రతికించుకోవాలని ఎన్నికల ముందు వాగ్దానం చేసిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పథకాలు సూపర్ సిక్స్ తక్షణమే అమలు చేయాలని, తల్లికి వందనం పథకం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకం అమలు చేయాలని, వేసవికాలం రీత్యా ప్రభుత్వం గ్రామీణ ఉపాధి కూలీలకు పనులు సమయంలో బరకాలు లేక టెంట్లు వేయించి మంచి నీళ్లు సౌకర్యం ఏర్పాటు చేయించి ఓరాస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేటట్లు ప్రభుత్వం తగినచర్యలు తీసుకోవాలని, కార్మికులకు సన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదాలు ఉన్నాయని ముందుగా గుర్తించి వాటిని అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు బొబ్బిలి శ్రీనివాస్, పప్పు ఆదినారాయణ, కేశవరపు అప్పలరాజు, మహిళా సమైక్య జిల్లా కన్వీనర్ ఆరుగుల భవాని,పి. సత్యనారాయణ, తుపాకుల లక్ష్మీనారాయణ, అర్జున్ రావు, రామయ్య, స్వామి బాబు, మోహన్, అనిల్, మడగల రమణ సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్, ఐపీఎల్ బెట్టింగ్ తో జీవితాలు నాశనం చేసుకోవద్దు

## - చందుర్తి సిఐ జి. వెంకటేశ్వర్లు




చందుర్తి మార్చి 25(నిజం న్యూస్):క్రికెట్ బెట్టింగ్ లు చేసి డబ్బులు కోల్పోయి ఆర్థిక ఇబ్బందులకు లోనై ఎలాంటి అనర్థాలకు పాల్పడవద్దని చందుర్తి సిఐ జి. వెంకటేశ్వర్లు యువతకు పిలుపునిచ్చారు. స్థానిక ఠాణా లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... దేశంలో ధనాధన్ ఆటగా పేరొందిన ఐపియల్ క్రికెట్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో యువత గెలుపు ఓటములు పై పందాలు కాయవద్దని అన్నారు. అలాంటి వాటికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవలి కాలంలో తేలికగా డబ్బు సంపాదించాలనే ఆశతో యువకులు ఆన్ లైన్ బెట్టింగులు, క్రికెట్ బెట్టింగ్ లు చేస్తూ నష్టపోయి వత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతూ తమ జీతాలను అర్థాంతరంగా చాలించడమే కాకుండా తల్లి దండ్రులకు కడుపుకోత మిగులుస్తున్నారని అన్నారు. ఐసీసీ నిర్వహించేది క్రికెట్ ఆటే కానీ బెట్టింగ్ తిమింగలాలకు అది ఫక్తు వ్యాపారం. పెద్దచేప రూపంలో చిన్న చేపలను మింగే ఆట. దీనిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం ఐపియల్ సీజన్ నడుస్తున్న పరిస్థితుల్లో తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలని వారి ప్రవర్తనలో ఏదైనా మార్పులు కనబడితే తక్షణమే స్పందించండి. అంటిపెట్టుకుని ఉండండి.లేదంటే డబ్బు తోపాటు ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. అలాంటి సంఘటనలు చోటు చేసుకుంటే ఎవరు తీర్చలేని లోటవుతుంధని తెలిపారు.ఎవరైనా క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడితే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని సిఐ జి. వెంకటేశ్వర్లు కోరారు.

# బలభద్రపురంలో పర్యటించిన సిపిఎం బృందం

## - ఆరోగ్య సమస్యలను విన్నవించిన స్థానిక ప్రజలు



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి మార్చి 25తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురంలో సిపిఎం బృందం మంగళవారం పర్యటించింది. తొలుత గ్రాసిమ్ ఫ్యాక్టరీ సందర్శించి ఉత్పత్తి వివరాలను అడిగితెలుసుకున్నారు మెడికల్ క్యాంపులు సందర్శించి అక్కడ వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పలు సమస్యలను బృందం దృష్టికి తీసుకొచ్చారు.మెడికల్ క్యాంపులో కేవలం 300 మాత్రమే ఓపీ నమోదైందని తెలిపారు. బలభద్రపురంతో పాటు పరిసర ఐదు గ్రామాల్లో సుమారు 50వేల జనాభా ఉన్నారని వివరించారు. ఈ ప్రాంతంలో ప్రజారోగ్యంపై సమగ్ర విచారణ జరిపాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వంపై ఉందన్నారు. కేన్సర్ వ్యాధితో గడిచిన వారంలోనే ముగ్గురు మృత్యువాత పడ్డారని తెలిపారు. గ్రాసిమ్ ఫ్యాక్టరీ నుంచి విడుదలవుతున్న ఫ్యాక్టరీ వ్యర్థాలు భూ గర్భ జలాలలో కలుస్తున్నాయని, తద్వారా తమ ప్రాంతంలో కలుషిత నీరు సరఫరా అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా గాలి, భూమి, నీరు కాలుష్యంపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. గ్రాసిమ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉపాధి మేడిపండు చందంగా మారిందని తెలిపారు. కేవలం అన్స్కిల్డ్ ఉద్యోగాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని వివరించారు.75 శాతం స్థానికులకే ఉద్యోగాలంటూ గత ప్ర భుత్వం ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదని, పరిశ్రమలపై ప్రభుత్వ పర్యవేక్షణ కొరవడిందని అన్నారు. అదే విధంగా కాపవరంలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటును విరమిం చుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు.ఆపరిశ్రమ ఏర్పాటైతే రాజమండ్రి, కాకినాడ తదితర ముఖ్యపట్టణాల నుంచి చెత్తను తమ గ్రామానికి చేర్చే ప్రమాదం ఉందని ఇప్పటికే ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న తమ పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారనుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రాసిమ్ పరిశ్రమ ఏర్పాటును తాము వ్యతిరేకించిన కారణంగా రుడా ద్వారా అనుమతులు తెచ్చుకున్నారని తమ గ్రామానికి కేటాయించిన 91 శాతం నిధులు ఇప్పటికీ చెల్లించలేదని గ్రామ సర్పంచ్ బి.రామరావు తెలిపారు. ఈ పర్యటనలో మాజీ ఎంపి,మిడియం బాబురావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, సిపిఎం తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.పవన్, జువ్వల రాంబాబు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ఆరోగ్య సమస్యలు- తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

## - డాక్టర్ కొమ్మినేని వీర శంకరరావు సూచనలు...

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:25వేసవి ఎండలతో అనేక రుగ్మతలు వ్యాపిస్తుండటం సహజం. డీ హైడ్రేషన్ నుంచి ఫుడ్ పాయిజనింగ్ వరకూ కొన్ని వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. చాలా వ్యాధులు వైరస్ల వల్ల వస్తాయి. పరిశుభ్రతకు ఎక్కువ శ్రద్ధ వహించాలి. తరచుగా చేతులు, కాళ్లు కడుక్కోవాలి. ప్రయాణం చేసేటప్పుడు హ్యాండ్ శానిటైజర్ ఉపయోగించటం మర్చిపోవద్దు. శరీరాన్ని హైడ్రేట్గా ఉంచుకోవటం చాలా అవసరం. వేసవిలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యల గురించి పట్టణంలోని కొమ్మినేని ఆసుపత్రి నిర్వాహకులు, డాక్టర్ కొమ్మినేని వీర శంకరరావు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఇలా వివరిస్తున్నారు.

### వడదెబ్బ (సన్స్ట్రోక్)..

ఎండలో ఇష్టానుసారంగా తిరిగినా, నీరు తక్కువగా తీసుకున్నా వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీల కంటే ఎక్కువగా ఉన్నా, అయోమయం, గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస తీసుకోవటంలో ఇబ్బంది, చెమట పట్టకపోవటం, కాళ్ళూ చేతుల నొప్పులు, శరీరం తిమ్మిరి, వాంతులు, తలనొప్పి, స్పృహకోల్పోవటం వంటివి వడదెబ్బ లక్షణాలు. వడదెబ్బ తగిలిన వ్యక్తి శరీరాన్ని చల్లబర్చాలి. తడిగుడ్డతో శరీరమంతా తుడవాలి. నీళ్లు తాగించి వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లటం ఉత్తమం. ఈ సమస్య రాకుండా ఉండాలంటే నీరు ఎక్కువగా తాగాలి. నిమ్మరసం, కొబ్బరినీరు, గ్లూకోజ్ డి వంటివి తీసుకోవాలి.ఇంట్లో ఎలక్ట్రోరల్ పౌడర్ లేదా ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు ఉంచుకోండి. అవి అందుబాటులో లేకపోతే చక్కెర, ఉప్పు కలిపిన నీరు తాగండి.

### విషాహారం (ఫుడ్పాయిజనింగ్)...

ఆహారం ద్వారా వ్యాపించే వ్యాధులు వేసవిలో సాధారణం. ఇవి ఎక్కువగా హానికారక బ్యాక్టీరియా, పరాన్నజీవుల వల్ల వస్తాయి. అధిక వేడికారణంగా ఆహారం త్వరగా పాడవుతుంది. అలాంటి ఆహారం తీసుకోవటం వల్ల ఫుడ్ పాయిజనింగ్ అయ్యే ప్రమాదం ఉంటుంది. ఆహారం చెడిపోకుండా చూసుకోవాలంటే బాగా ఉడికించాలి. వండిన ఆహారాన్ని బయట వేడిలో ఉంచినప్పుడు బ్యాక్టీరియా పెరుగుతుంది. ఈ సమస్యను అధిగమించేందుకు తాజా ఆహారాన్ని తినటం ముఖ్యం. మసాలాలతో కూడిన ఆహారాన్ని తగ్గించాలి



### కంటి ఇన్ఫెక్షన్ ..

ఈ కాలంలో కనిపించే కొన్ని సాధారణ కంటి వ్యాధుల్లో కంటి వాపు, అలెర్జీ, కంజక్టివైటిస్ ఉంటాయి. తగినంత విశ్రాంతి కళ్లకు ఇవ్వాలి. వాటిపై ఒత్తిడి తగ్గించాలి. మీ కళ్ళు, ముఖాన్ని క్రమం తప్పకుండా శుభ్రమైన నీటితో కడగాలి. ఎండలో బయటకు వెళ్తే కళ్లజోడు వాడటం మంచిది. సమస్యలు వస్తే డాక్టరు సిఫారసు మేరకు ఐడ్రాప్స్, మందులు వాడాలి.

### అతిసార..

ఎండవేడి కారణంగా ఆహారం త్వరగా పాడైపోతుంది. అలాంటి ఆహారం తీసుకుంటే వేసవిలో విరోచనలు సాధారణం. కలుషిత ఆహారం తినటం, నీరు తాగటం, మద్యపాన అలవాట్లు డయేరియాకు దారితీస్తాయి. అతిసారం నుంచి దూరంగా ఉండటానికి నీటిని మరిగించిన తర్వాత మాత్రమే తాగటం అలవాటుగా చేసుకోవాలి. కూరగాయలను ముక్కలుగా చేయటానికి ముందు, తర్వాత వాటిని బాగా కడగాలి. ఇళ్లల్లో ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా చూసుకోవాలి. పాడైనవి కాకుండా వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవటం మేలు.

### కామెర్లు..

నీటి ద్వారా సంక్రమించే వ్యాధి. ఇది హైపటైటిస్ ఎ వల్ల వస్తుంది. ప్రధానంగా కలుషిత మైన ఆహారం, నీటి వినియోగం వల్ల వస్తుంది. సకాలంలో చికిత్స చేయకపోతే ఈ వ్యాధి కాలేయం పనితీరును ప్రభావితం చేస్తుంది. ఇది పిత్తం అధిక ఉత్పత్తికి దారితీస్తుంది.

### టైఫాయిడ్...

జ్వరం వస్తే సొంత వైద్యంతో నిర్లక్ష్యం చేయొద్దు. జ్వరంతోపాటు తలనొప్పి, నీరసంగా ఎక్కువగా ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. అపరిశుభ్ర ఆహారం, నీరు తీసుకోవటం వల్ల ఈ సమస్య వస్తుంది. కలుషిత ఆహారం, నీటి వనరులు బ్యాక్టీరియాకు సంతానోత్పత్తికి ప్రదేశంగా మారతాయి. టైఫాయిడ్ వస్తే బలహీనత, ఆకలిలేకపోవటం, కడుపులో నొప్పి, అధిక జ్వరం వంటి లక్షణాలు కన్పిస్తాయి.పైన పేర్కొన్న వ్యాధులకు అధునాతనమైన మందులు అందుబాటులో ఉన్నాయని, లక్షణాలు కలిగిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని డాక్టర్ కొమ్మినేని శంకరరావు సూచించారు.

# తాగునీటి సరఫరాలోని లోపాలను సరిదిద్ది, ప్రజలకు సురక్షిత నీరు అందించండి : మాజీమంత్రి ప్రత్తిపాటి

## - తాగునీటి సరఫరా పైప్ లైన్లు, డంపింగ్ యార్డ్ ను పరిశీలించి మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేసిన ప్రత్తిపాటి.

## - ప్రజల నుంచి తాగునీరు, పారిశుధ్య నిర్వహణపై ఫిర్యాదులు రాకూడదు : ప్రత్తిపాటి.

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి: 25వేసవి దృష్ట్యా తాగునీరు సక్రమంగా అందేలా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని, పైపులైన్ల మధ్యలో ఉండే లీకేజ్ లను సరిచేసి, నీటివృథాను అరికట్టి, సురక్షిత నీరు ప్రజలకు అందించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు.మంగళవారం ఆయన పట్టణ ప్రజలకు తాగునీరు సరఫరా చేసే పైప్ లైన్ వ్యవస్థను, స్థానిక డంపింగ్ యార్డ్ ను పరిశీలించి మున్సిపల్ అధికారులకు పలుసూచనలు చేశారు. ఎండలు పెరిగిన నేపథ్యంలో నీటివినియోగం అధికంగా ఉంటుందని, తాగునీరు అందలేదని ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పుల్లారావు స్పష్టం చేశారు. నీటి సరఫరా వ్యవస్థలో ఏవిధమైన సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీటి పైపులైన్ల పగుళ్లు, ఇతర లీకేజ్ లను వెంటనే సరిచేయాలని, సురక్షితమైన నీరు ప్రజలకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పుల్లారావు తెలిపారు. మురుగునీరు రోడ్లపైకి రాకుండా డ్రైనేజ్ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. బ్లీచింగ్, క్లోరినేషన్ ప్రక్రియలు సమయానుగుణంగా జరగాలని, దోమల బెడద లేకుండా ఫాగింగ్ చేయాలని మాజీమంత్రి మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలోని శారదాహైస్కూల్ పక్కన ఉన్న శ్మశానవాటికను ఆధునికీరించాలని, కంపచెట్లు.. వ్యర్థాలు వీలైనంత త్వరగా తొలగించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పుల్లారావు అధికారుల్ని ఆదేశించారు.డంపింగ్ యార్డ్ నిర్వహణలో అజాగ్రత్త, అశ్రద్ధ సహించను..చెత్త తీసుకొచ్చి పడేశాము... పని అయిపోయిందని భావించకుండా డంపింగ్ యార్డ్ నిర్వహణలో అజాగ్రత్త, అశ్రద్ధ సహించేది లేదని, చెత్తపేరుకుపోకుండా చూడాలని పుల్లారావు అధికారులకు సూచించారు. పొడిచెత్తను రీ సైకిల్ చేయడం, తడి చెత్తను విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లకు తరలించే ప్రక్రియ సజావుగా జరగాలన్నారు. డంపింగ్ యార్డ్ లో చెత్తను తగలబెట్టేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సమీపంలోని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని పుల్లారావు సూచించారు. ముఖ్యంగా ఆకతాయిలు, మందుబాబులు డంపింగ్ యార్డ్ చుట్టుపక్కల మద్య, ధూమపానం చేయకుండా నిఘా ఉంచాలన్నారు. ఈ పనుల పరిశీలనలో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ రఫ్ఫాని, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, మునిసిపల్ %ఉ.జు% షేక్ రహీం, పార్టీ సీనియర్ నాయకులు షేక్ కరీముల్లా, పల్నాడు జిల్లా రైతు అధ్యక్షులు వీరారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, జనసేన పార్టీ నాయకులు భాషా పలువురు నాయకులు,వార్డు నాయకులు విచ్చేశారు.



# సైబర్ నేరస్తునికి పట్టుకున్న ఊరుకొండ పోలీసులు

## - సైబర్ నేరానికి పాల్పడ్డ వ్యక్తికి జైలు శిక్ష

ఊర్కొండ న్యూస్ 25 నిజం చెబుదాం బీహార్ కు చెందిన సత్యేంద్ర రాయ్ సూర్యాలత కాటన్ మిల్ లో పనిచేస్తున్నాడు. తేదీ 09.11.2023 నాడు %చీూవ్% అనే ఆప్ ద్వారా 125000/- రూపాయలు పోగొట్టుకున్నాడు. ఇది జార ండ్ రాష్టానికి చెందిన ఎండి. అమిర్ అన్సారీ సైబర్ నేరానికి పాల్పడ్డాడు. అయితే ప్రస్తుత %జ×% ఇన్వెస్టిగేషన్ చెసి నేరస్థునికి శిక్ష పడేట్లు చేసాడు. సాక్షాధరాలను పరిశీలించిన మీదట జూనియర్ సివిల్ జడ్జి కల్వకుర్తి %వూ. జీ%. కావ్య నేరస్థునికి 1 %ఎముతీ% జైలు శిక్ష 2000/- రూపాయల జరిమానా విధించినారు. ఇట్టి కేసులు కల్వకుర్తి %ఎఱ% నాగార్జున, %ూూూ% మురళీ మోహన్, ఊర్కొండ %ూ×% కృష్ణ దేవా, కోర్ట్ కానిస్టేబుల్ కృష్ణ నాయక్.

# ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

- ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పిస్తుంది
- గత కొద్దిరోజులుగా క్యాన్సర్ ఈ గ్రామంలో కేసులు ఎక్కువ అవుతున్నాయి అని ప్రజల ఆందోళనలో ఉన్నారు
- నేషనల్ క్యాన్సర్ యావరేజ్ ప్రకారంప్రతి 10,000 మందిలో ..30 మందికి క్యాన్సర్ పాజిటివ్ సాధారణంగా వస్తుంది
- పాత్రికేయ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



నిజం చెపుతాం బిక్కవోలు ప్రతినిధి మార్చి 25 తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి బలభద్రపురం గ్రామంలో జరుగుతున్న మెడికల్ క్యాంప్,ఇంటింటికి సర్వేపై సోమవారం నాడు వివరాలు వెల్లడించారు ఆమె మాట్లాడుతూ.జిఎస్ఎల్ మెడికల్ కాలేజ్ నుండి క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సు ద్వారా నిర్ధారణ పరీక్షలు మొదలు పెట్టడం జరిగిందని.కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజ్ నుంచి ప్రొఫెసర్స్ బృందం సర్వే నిర్వహిస్తుందని.గత కొద్దిరోజులుగా క్యాన్సర్ ఈ గ్రామంలో కేసులు ఎక్కువ అవుతున్నాయి అని ప్రజల ఆందోళనలో ఉన్నారని.ఐదు రోజుల క్రితం ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి బలభద్రపురం గ్రామం గురించి అసెంబ్లీ ప్రస్తావించడంతో.ప్రభుత్వం తరఫున అధికారులు స్పందించి,డోర్ టు డోర్ సర్వే లైన్స్ చేయడం జరుగుతుందని,క్యాన్సర్ తో బాధపడుతున్న వారిని గుర్తించడం జరిగిందని.క్యాన్సర్ తో చనిపోయిన వాళ్ళు క్యాన్సర్ సింటమ్స్ ఉన్నవాళ్లను గుర్తించి,15 మందికి క్యాన్సర్ ట్రీట్మెంట్ అందించడం జరుగుతుందని తెలియజేశారు.ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని,నేషనల్ క్యాన్సర్ యావరేజ్ ప్రకారంప్రతి 10,000 మందిలో 30 మందికి క్యాన్సర్ పాజిటివ్ సాధారణంగా వస్తుందని,19 మంది ఇప్పటి వరకు క్యాన్సర్ తో ట్రీట్మెంట్ చేయించుకుంటున్న వారిగా గుర్తించామని,త్రోట్ క్యాన్సర్,స్కిన్ క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్,బ్రెయిన్ క్యాన్సర్ ఇలా వివిధ రకాల క్యాన్సర్లు ఈ గ్రామంలో నవోదయని అందులో బ్రెస్ట్..క్యాన్సర్,సర్వేకల్ క్యాన్సర్,వ్యాక్సినేషన్ కూడా స్టార్ట్ చేశామని,33 టీమ్స్ గ్రామంలో ఫామ్ చేసి38 కేసులను అనుమానిత కేసులుగా నమోదు చేయడం జరిగిందని, డాక్టర్ల బంధం అన్ని పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని,అంతేకాకుండా హోలీ బాబా క్యాన్సర్ రీసెర్చ్ టీం కూడా ఇక్కడే ఉంది అవసరమైతే వారి సహాయం కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామంలో 36 కుటుంబాల్లో క్యాన్సర్ డెత్స్ జరిగాయని వాటి వివరాలు సేకరిస్తున్నామని, ఐ సి ఎం ఆర్ లెక్కల ప్రకారం 8 మంది బ్రాస్ట్ కాన్సర్ నిదరణ జరిగిందని తెలియజేశారు.

## రాజీవ్ యువ వికాస్ పథకాన్ని" నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

**- చెన్నూరి విజయలక్ష్మి, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 25,( నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న "రాజీవ్ యువ వికాస్ పథకం" తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చెన్నూర్ విజయలక్ష్మి కోరారు. మహిళలైతే కుట్టు మిషన్స్ గాని, కిరాణం షాప్ కు, బెంగాల్ స్టోర్ కు, బ్యూటీ పార్లర్ కు అవకాశాలు ఇతర ఇతర అవకాశాలున్నాయి. పురుషులకు కూడా ఫోటో స్టూడియో గానీ, వారికి వాటర్ ఫిల్ బైక్ సంబంధించింది కానీ ఇంకా ఇతర ఇతర చాలా ఉన్నాయి. అవి కూడా తెలుసుకొని మీరు ఏదైతే వృత్తి చేయాలనుకుంటున్నారో ఏదైతే వ్యాపారం చేసుకోవాలనుకుంటున్నారో ఆ వ్యాపారం పెట్టుకొని మీ కుటుంబం అభివృద్ధి కోసం పాటుపడతారని ఆశిస్తూ ఈ అవకాశం తెలంగాణ ఎస్ టి, ఎస్ సి , బి సి, మైనారిటీలకు, క్రిస్టియన్స్ వారికి అవకాశం ఉన్నది . ప్రభుత్వం మనకు అవకాశం కల్పించినందుకు మనం సద్వినియోగం చేసుకోవాలని ఆశిస్తూ ప్రతి ఒక్కరు అర్హులైన వారు ఈ అప్లికేషన్స్ పెట్టుకొని మీరు ప్రభుత్వం నుంచి వచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తూ మనకి అవకాశం కల్పించిన పెద్దలకు సీఎం రేవంత్ రెడ్డి కి హృదయపూర్వకధన్యవాదాలు తెలియజేస్తున్నాం

## రోడ్డు ప్రమాద బాధితులకు తిరుపతిరెడ్డి చేయూత



తొర్రూరు మార్చ్ 25(నిజం చెప్పుతాం) ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన, తీవ్రంగా గాయపడ్డ బాధితులకు తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అండగా నిలిచి వారి కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన కూలీలు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదానికి గురై జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్న 15 కుటుంబాలు,చర్లపాలెం గ్రామంలో 3 కుటుంబాలకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు పరామర్శించి 18 మంది బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉపాధి కోసం కూలి పనికి వెళుతున్న క్రమంలో ప్రమాదవశత్తు ఆటో బోల్తా పడి ఒకరు మృతి చెంది, పలువురికి తీవ్రంగా గాయాలు కావడం బాధాకరమన్నారు.ఈ సంఘటన తనను ఎంతో బాధ వేసిందన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులను కోరినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. సంఘటన బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మెరుగు మల్లేశం గౌడ్, తూనం శ్రావణ్ కుమార్, ధర్మారపు మహేందర్, శ్రీనివాస్, నాగిరెడ్డి, పెద్ది ప్రవీణ్ గౌడ్, అబ్బాస్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ముట్టడిలో పాలకుర్తి యువజన నాయకులు



తొర్రూరు మార్చ్25(నిజం చెప్పుతాం) ఉద్యోగాలు ఇవ్వండి యువకుల చేతులకు సంకెళ్లు కాదని డిమాండ్ చేస్తూ మంగళవారం ఢిల్లీలో ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని బారికేడ్లను ఎక్కి నియనత బీజేపీ పాలనకు నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొనాసి క్రాంతి కుమార్, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు కమలాకర్ యాదవ్, పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరీష్, జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అభిరామ్ నాయక్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల హక్కుల సాధనకై మార్చి 29న చలో మానుకోటను జయప్రదం చేయండి...

**- లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్.**
**- 2వసారి ఏకగ్రీవంగా ఎల్.హెచ్.పి.ఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు ధరావత్ దేవి.**





తొర్రూరు మార్చి 25(నిజం చెప్పుతాం)గిరిజనుల హక్కుల సాధనకై మార్చి 29న చలో మానుకోట కార్యక్రమాన్ని గిరిజనలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో చలో మానుకోట కార్యక్రమం కరపత్రాలను గిరిజనులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేలుగా గెలిచిన లంబాడీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలలో ఒకరికి క్యాబినెట్ మంత్రి పదవి ఇవ్వాలని... లంబాడీల మాతృభాష అయిన గోర్ బోలిని గుర్తించి రాజ్యాంగంలో ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని.. ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ వక్రీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు సామాజిక న్యాయం క్రిమిలేయర్ తో రిజర్వేషన్లను జీరో చేసే కుట్ర పై పోరాటం ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణలో క్రిమిలేయర్ ను తొలగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా కులగనన చేపట్టి జనాభా దామాషా ప్రకారం గిరిజనులకు రాష్ట్రంలో 12% కేంద్రంలో 14% వరకు రిజర్వేషన్ కల్పించి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని అన్నారు. రాష్ట్రంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగాల భర్తీ విషయంలో ఏజెన్సీ వ్యవస్థను రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వమే భర్తీ చేయాలని రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అతిపెద్ద గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్ లో గిరిజన మ్యూజియంలో ఏర్పాటు చేయాలని గిరిజనుల వేషధారణ కోసం హస్తకళ నైపుణ్యం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి ఔత్సాహికులను ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. గిరిజనుల భూములు కబ్జాకు గురి కాకుండా ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా రెండవసారి లంబాడా హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలుగా ధరావత్ దేవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ధరావత్ దేవి మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన జిల్లా కమిటీకి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నా మీద నమ్మకంతో రెండవసారి జిల్లా అధ్యక్షురాలిగా నియమించిన మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా గిరిజన మహిళల హక్కుల పరిరక్షణకై సంఘం బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు గిరి నాయక్ పాలిశెట్టి శ్రీనివాసరావు గిరిజనులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 25 (నిజం చెపుతాం)మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులుతో కలిసి వైద్య అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా, అన్ని పిహెచ్సి ల పరిధిలో ఏఎన్సి( ప్రెగ్నెన్సీ) రిజిస్ట్రేషన్ ల సంఖ్య పెరగాలని సూచించారు. ఆశ వర్కర్లతో డేటా తెప్పించుకొని గ్రూపులు ఏర్పాటు చేసి ఏఎన్సీ( ప్రెగ్నెన్సీ) రిజిస్ట్రేషన్లు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆశా వర్కర్లతో రెగ్యులర్గా రివ్యూ మీటింగ్ కండక్ట్ చేసి ఏఎన్సీ రిజిస్ట్రేషన్ లను పర్యవేక్షించాలన్నారు. వచ్చే నెల నుంచి పీహెచ్సీలలో ప్రసవాల సంఖ్య పెరగాలని సూచించారు.అదేవిధంగా శిశువుల్లో 100% వ్యాధి నిరోధక ( ఇమ్యునైజేషన్ ) టీకాలు వేయించాలన్నారు. స్యామ్, మామ్ పిల్లలను మెరుగైన పురోగతి కోసం ఎన్ ఆర్ సి కి రప్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో 30 ఏళ్ల పైబడిన వారికి నిర్వహిస్తున్న మిషన్ మధుమేహ( డయాబెటిక్ పరీక్షలు) కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు ఎంత మేర పూర్తయిందని కలెక్టర్ ఆరా తీశారు. జిల్లాలో ఇప్పటివరకు 90% పూర్తి చేసినట్లు, ఇప్పటివరకు పరీక్షలు చేసిన వారిలో 2114 కొత్త డయాబెటిస్ కేసులు నిర్ధారణ అయినట్లు ఎన్సీడీ అధికారి బదులిచ్చారు.మార్చి 31 లోపు మిషన్ మధుమేహ కార్యక్రమాన్ని 100% పూర్తి చేసి, వ్యాధి నిర్ధారణ అయిన వారి డేటాను ఆన్లైన్లో నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆస్పత్రులకు వచ్చే రోగులకు ఓ పి డి నమోదు సమయంలోనే అభా కార్డుల జనరేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.వందరోజుల టీబీ సర్వే కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచి కుటుంబ సంక్షేమ శాఖ తరపున అవార్డు దక్కించుకున్న నేపథ్యంలో.. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఇలాగే రానున్న రోజుల్లో వైద్యారోగ్య శాఖ తరపున అన్ని కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. సమావేశంలో వైద్యశాఖ అధికారులు డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ రామచంద్ర, జిజిహెచ్ సూపరింటెంట్ రంగారావు, మెడికల్ ఆఫీసర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వావసు నామ ఉగాది నూతన సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 25 (నిజం చెపుతాం)మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో విశ్వ బ్రాహ్మణ వేదపండితులచే రూపొందించిన విశ్వావసు నామ తెలుగు నూతన సంవత్సరం ఉగాది సందర్భంగా పంచాంగాన్ని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు, ప్రజలను చైతన్య పరిచే ప్రబోధాలు అర్చకుల నుండి రావాలని ఆయన కోరారు. అర్చకులు వల్లించే మంత్రాల యొక్క విశిష్టత, అర్థం తెలియజేసి భక్తులను సన్మార్గం వైపు మళ్లించాలని ఆయన అన్నారు. ఈ తెలుగు ఉగాది నూతన సంవత్సరం జిల్లా ప్రజల జీవితాల్లో మంచి మార్పు తీసుకు రావాలని , అందరికి శుభం జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం వేదపండితులు ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం జిల్లాఅధ్యక్షుడు నారాయణదాసు గోవర్ధనాచారి, గౌరవాధ్యక్షులు లవకుమారాచారి, హిమవంతాచారి, నరసింహాచారి, బ్రహ్మచారి, బైరోజు చంద్ర శేఖర్, విరాట్ ఆచారి, శ్రీహరి ఆచారి, విక్రమ్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# అమరచింత,ఆత్మకూరు మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి,నల్ల పన్నుల వసూళ్లు పై దృష్టి సారించాలి



## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 25 (నిజం చెపుతాం) మంగళవారం అమరచింత మున్సిపాలిటీ కార్యాలయంలో ఆత్మకూరు, అమరచింత మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలో ప్రాపర్టీ, నల్లా పన్నుల వసూళ్ల వేగం పెంచాలని, ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించడానికి వీల్లేదని సూచించారు. బిల్ కలెక్టర్ ల తో పాటు మున్సిపాలిటీలో సిబ్బందిని అందరినీ పన్ను వసుల కోసం కేటాయించి వేగంగా వసూళ్లు చేయాలన్నారు.నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా పన్నుల వసూళ్లపై పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పన్ను వసూళ్ల కోసం వెళ్లే సిబ్బంది వద్ద తప్పనిసరిగా అత్యధిక బకాయిలు ఉన్న వారి జాబితా ఉండాలని సూచించారు. బకాయిలు ఉన్నవారికి నోటీసులు పంపించాలని పోస్ట్ ద్వారా, మరియు డోర్ టు డోర్ వెళ్లినప్పుడు కూడా నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా, రెండు మున్సిపాలిటీల యొక్క ఆదాయము,ఖర్చులపై కలెక్టర్ సమీక్షించారు.

# ఎల్ఆర్ఎస్ పేమెంట్లపై దృష్టి సారించాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 25 (నిజం చెవుతాం)ఎల్ఆర్ఎస్ పేమెంట్లపై మున్సిపల్ కమిషనర్లు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇదివరకే రూ.1000 కట్టి దరఖాస్తు చేసుకున్న వారు ఎల్ఆర్ఎస్ ఫీజు పేమెంట్ చేసి రెగ్యులరైజ్ చేసుకునే విధంగా వారికి తెలియజేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్లను క్రమబద్ధీకరించుకోకపోతే అనధికారిక లేఔట్ లపై చర్యలు తప్పవని యజమానులకు తెలియజేయాలన్నారు. సమావేశంలో అమరచింత మున్సిపల్ కమిషనర్ రవిబాబు, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ తదితరులు ఉన్నారు.

# ప్రపంచ నీటి దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 25 (నిజం చెబుతాం) మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని హెచ్ బీ కాలనీ సెయింట్ పాల్స్ పాఠశాలలో హైదరాబాద్ జలమండలి వారి సహకారంతో నిర్వహించిన ప్రపంచ నీటి దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేటర్ ప్రభుదాస్ నీటి సంరక్షణ గురించి విద్యార్థులకు వివరించారు. నీటిని వృథా చేయొద్దన్నారు. నీటి సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ ఇళ్లలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని వర్షపు నీటిని వృథా పోకుండా నిల్వ చేసుకోవాలని కోరారు. గౌరవ తెలంగాణ రాష్ట్ర ప్రధాత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కాళేశ్వరం అనే గొప్ప కట్టడం ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తాగు సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసిన ఘనత కేసీఆర్ దే అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు నీటిని ఎలా ఉపయోగించాలి మానవ మనుగడకు నీటి యొక్క ప్రాముఖ్యత ప్రాధాన్యము గూర్చి వ్యాసాలు వినిపించారు. పాఠశాల విద్యార్థులు డివిజన్ వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. నీటి సంరక్షణపై నినాదాలు చేస్తు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హైదరాబాద్ జలమండలి డీజీఎం సతీష్, ఏజీఎం వేణుగోపాల్ స్థానిక నాయకులు మల్లేష్ గౌడ్, చంద్రశేఖర్, మురళీకృష్ణ పాఠశాల ప్రిన్సిపల్ సత్తిరెడ్డి ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రభుత్వ ఉన్నత అధికారులకు భారత నాణ్యత ప్రమాణాల బ్రోచర్ల అందజేత..





## - నాగర్ కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ కి బి ఐ ఎస్ బ్రోచర్ అందజేత బిఐఎస్ ఆర్గనైజర్స్..

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 25 (నిజం చెపుతాం)ప్రపంచ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాలు ఆహారం మరియు సరఫరాల మంత్రిత్వ శాఖ వారిచే వితరణ చేయబడిన భారత నాణ్యత ప్రమాణాల బ్రోచర్లను నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులకు నేడు అందజేయడం జరిగింది. భారత నాణ్యత ప్రమాణాల సంస్థ వివిధ రకాల వస్తువులు వాహనాలు పరికరాలు పనిముట్లు తినుబండారాలు ఆహార ఉత్పత్తులు వంట నూనెలు ఆభరణాలు వస్త్రములు, మందులు ఎరువులు పురుగు మందులు విత్తనాల లాంటి అనేక రకాల ఉత్పత్తుల తయారీ కోసం నాణ్యత ప్రమాణాలు తనిఖీ చేసి ఆయా కంపెనీలకు అమ్మకం లైసెన్స్ మరియు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తుంది. అమ్మకం ధర తయారీ తేదీ కాలపరిమితి వారంటీ గ్యారెంటీ మొదలగును అనిత ప్రమాణాలను వినియోగదారులు తనిఖీ చేసుకొనుటకు ఉపయోగపడే బిఐఎస్ కేర్ యాప్ ఉపయోగం మొదలగు వివరాలతో కూడిన బ్రోచర్లను, నాగర్ కర్నూల్ వినియోగదారుల మండల్ ఆధ్వర్యంలో నాగర్కర్నూల్ జిల్లా ఉన్నతాధికారులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వినియోగదారుల మండలి సభ్యులు బంకల రవీందర్, ప్రవీణ మేడం, దయాకర్, పాల్గొన్నారు.

# బిజెపి సీనియర్ నాయకులను కలిసిన చిలుకానగర్ అధ్యక్షుడు డప్పు దత్త సాయి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 25 (నిజం చెబుతాం)భారతీయ జనతా పార్టీ చిల్కానగర్ డివిజన్ శాఖకు నూతన అధ్యక్షులుగా డప్పు దత్తసాయి ఎన్నికైన సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ను బిజెపి జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసిన చిల్కానగర్ డివిజన్ నాయకులు. దత్తసాయి ఆధ్వర్యంలో బిజెపి చిల్కానగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ సీనియర్ నాయకులు వీరారెడ్డి , గోనె అంజయ్య , కంచర్ల భరత్ రెడ్డి లతో కలసి వందలాది నాయకులు కార్యకర్తలతో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని కలసి వారి ఆశీస్సులు తీసుకుని ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా ఈటల రాజేందర్ దత్తసాయి ని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ సామాన్యుడికి సైతం గౌరవం దక్కేంది కేవలం బిజెపి పార్టీలో మాత్రమే అని పార్టీ కోసం కష్టపడి పని చేసినవారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని అన్నారు. నూతన అధ్యక్షుడి సారథ్యంలో డివిజన్ లోని ప్రజాసమస్యలపై పోరాడుతూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని అందుకు నావంతు సపోర్ట్ ఉంటుందిని ఎల్లప్పుడూ అటు ప్రజలకు ఇటు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పైడిపాల సాయిలు, అడెపు అంజయ్య, రాయల సతీష్, తన్నీరు కొండల్ రావు, కావాలి నర్సింహ్మా , సీకూరి కృష్ణ ముదిరాజ్, కొట్టం ఉపేందర్ రెడ్డి, బి.రామరాజు, వెంకటేష్ యాదవ్, యం. మమత, ప్రభావతి, కవిత, సునీత పద్మ, ఎక్కలదేవి నర్సింహ్మాలు, పోనబోయిన సుధాకర్, తెలంగాణ సంపత్, రాచకొండ శివకుమార్, పెరుమాళ్ శివ కుమార్, శ్రీనివాస్ చారి, రామకృష్ణ గౌడ్ , కేశవులు, సుమన్ నాయక్, సామల కృష్ణ, తమ్మల సాయి, పాస్తం సురేష్, శేఖర్ అన్న, సబ్బని



సత్యనారాయణ, రేషం మనోజ్, నాంపల్లి అశోక్ ప్రజాపతి, నాయిని మనీష్ , సంతోష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి మాల మహా పడి పూజ కార్యక్రమం

## - ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

ఊర్కొండ న్యూస్ 25 నిజం చెబుదాం నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలం ఈరోజు ఊరుకొండపేట లో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం మలాధారణ భక్తుల మహా పడి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి పెద్దూరి రామాంజనేయులు గౌడ్ స్వగృహంలో నిర్వహించినమహా పడి పూజ మహెూత్సవంగురుస్వామి దేవాలయ అర్చకులు దత్తాత్రేయ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.స్వామియే శరణం ఆంజనేయ.. శరణం శరణం ఆంజనేయ. స్వామి శరణం ఆంజనేయ అంటూ ఆంజనేయ స్వామి నామస్మరణతో మార్మోగింది.ఈ మహాపడిపూజ మహెూత్స వానికి పెద్దఎత్తున ఆంజనేయ స్వాములు, భక్తులు పాల్గొని ఆంజనేయ నామస్మర ణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లక్ష్మా రెడ్డి బీజేపీ నాయకులు రేపని శ్రీను అంజి రెడ్డి బాలస్వామి ఆంజనేయ స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలనలో ఆశా కార్యకర్తలపై నిర్బంధం దారుణం

## - ఆశా జిల్లా అధ్యక్షురాలు బాలమణి.

నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 25 ( నిజం చెపుతాం)మాది ప్రజా పాలన, ఇందిరమ్మ రాజ్యం అంటూ గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆశా కార్యకర్తలు సోమవారం తమ హక్కుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆశా లకు ఇచ్చిన మాట ప్రకారం కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేయాలనీ కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశా కార్యకర్తలు హైదరాబాద్ కోటి కమీషనరేట్ ముందు ధర్నా చేయడానికి వెళుతుంటే ఈ ప్రభుత్వం ఆశలను కర్కశంగా అణచివేసిందని నిర్దాక్షణంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో బంధించిందని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్బంధాన్ని నిరసిస్తూ మంగళవారం అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఆశ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షురాలు బాలమణి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.పోలీసుల చేత ఆశలను అరెస్టులు చేయిస్తే ఉద్యమం ఆగదని హెచ్చరించారు.24 గంటలుగా ప్రజల కోసం




నిర్విరామంగా పనిచేస్తున్న ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలని, ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరారు .కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటుతున్న ఆశాలకిచ్చిన హామీల విషయం నోరు మెదపడం లేదని విమర్శించారు . ఆశా కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారని ఉద్యమం బాట పడుతున్నారని ఆమె తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన




మాట ప్రకారం 18 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్ ల సాధన కోసం భవిష్యత్తులో జరిగే ఉద్యమంలో పెద్ద ఎత్తున ఆశా కార్యకర్తలు అందరూ పాల్గొనాలని కోరారు.ఆశా కార్యకర్తల నిరసన కార్యక్రమానికి వికలాంగుల హక్కుల వేదిక జిల్లా కార్యదర్శి కే కాశప్ప ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ మద్దతుతెలిపారు. ఈ నిరసనలో కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకులు నిర్మల,లక్ష్మి,శివమ్మ,నర్సమ్మ,రాధిక,మహేశ్వరి,లక్ష్మి,నాగమణి,నర్మధ తదితరులు పాల్గొన్నారు.

# హైమద్ నగర్‌లో పర్యటించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్

అంబర్పేట్: మార్చ్ 25( నిజం చెబుతాం )ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తి ప్రజలతో కలిసి పర్యటించి హైమత్ నగర్లో లోప్రెషర్ తో మంచినీరు సరఫరా అవుతుండడం వేసవికాలం కావడంతో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతుండడం గమనించి వెంటనే సంబంధిత అధికారులకు సిబ్బందికి తెలియజేసి సత్వరం సమస్యని పరిష్కరించాలని, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని లో ప్రెషర్ నీటి సమస్య లేకుండా చూడాలని తెలియజేశారు, అలాగే పటేల్ నగర్ లో నూతన డ్రైనేజ్ పైప్ లైన్ పనులను పరిశీలించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని తెలియజేశారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రంగు సతీష్ గౌడ్,మహేష్ ముదిరాజ్, బాలరాజు గౌడ్, అజార్,పాషా,సంతోష్ చారి, స్థానిక బస్తీ ప్రజలు నిర్మల, మాధవి,జ్యోతి,సరిత,సుశీల చాంద్,వెంకటయ్య,అన్వర్ అజీమ్,సుల్తానా,యనుస్ తదితరులు పాల్గొన్నారు



# యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'రాజీవ్ యువ వికాసం' ప్రారంభం



శేర్లింగంపల్లి నల్లగండ్ల మంగళవారం మార్చ్ 25 ( నిజం చెపుతాం న్యూస్ )యువతకు స్వయం ఉపాధిని పెంచడానికి తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు శ్రీ.రేవంత్ రెడ్డి గారు ప్రారంభించిన'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని యువత అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ గారు..శేరిలింగంపల్లి నియోజకవర్గ యువత అధిక సంఖ్యలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఏప్రిల్ 5వ తేదీ లోపు ఆన్లైన్ లో అప్లై చేసుకోవాలని పిలుపునిచ్చారు..శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ గారు అధ్యక్షతన ఈరోజు నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళ నాయకులతో 'రాజీవ్ యువ వికాసం' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా ఇంచార్జ్ మరియు నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో,యువత సాధికారత మరియు ఆర్థికాభివృద్ధికి తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ,గౌరవ ముఖ్యమంత్రివర్యులు,గౌరవ మంత్రులు ఈ పథకం కోసం రు.6,000/-(ఆరు వేల కోట్ల) కేటాయించడం జరిగిందని అన్నారు..ఈ పథకం కింద,లక్ష రూపాయల వరకు రుణాలకు 80 శాతం సబ్సిడీ,రెండు లక్షల వరకు ఉన్నవారికి 70 శాతం సబ్సిడీ,మూడు లక్షల వరకు ఉన్న రుణాలకు 60 శాతం సబ్సిడీ లభిస్తుందని తెలిపారు..ఈ పథకం షెడ్యూల్డ్ కులాలు (ఎస్.సి), షెడ్యూల్డ్ తెగలు (ఎస్.టి), వెనుకబడిన తరగతులు (బీసీ),(ఈ.డబ్లు.ఎస్) మరియు మైనారిటీ వర్గాల యువతకు స్వయం ఉపాధి రుణాలను అందిస్తుందని.ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారం,అర్హత కలిగిన లబ్ధిదారులకు స్వయం ఉపాధి యూనిట్లను స్థాపించడానికి 3 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం లభిస్తుందని..దరఖాస్తుల పరిశీలన వచ్చే నెలలో ప్రారంభమవుతుందని మరియు ఎంపిక చేయబడిన లబ్ధిదారులకు జూన్ 2న,తెలంగాణ నిర్మాణ దినోత్సవం రోజున రాయితీ రుణ మంజూరు పత్రాలు అందుతాయని... ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,నియోజకవర్గ కార్డినేటర్ రఘునందన్ రెడ్డి,సీనియర్ నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,కృష్ణ ముదిరాజ్,డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్,శ్రీమతి.రేణుక,మాజీ కౌన్సిలర్ సునీత రెడ్డి,బాప్పక నాగమణి,బ్లాక్ ప్రెసిడెంట్ శ్రీదేవి,భాగ్యలక్ష్మి,మహిళ నాయకులు పార్వతి,పర్వీన్,జయ,ప్రియదర్శిని,అనిత,దుర్గ,శ్రీజ రెడ్డి,విజయ లక్ష్మి,నియోజకవర్గ నాయకులు శేఖర్ ముదిరాజ్,కావూరి ప్రసాద్,వీరేందర్ గౌడ్,కనకమామిడి నరేందర్ గౌడ్,వాసు,కట్ల శేఖర్ రెడ్డి,మిరియాల ప్రీతం,ఉరిటీ వెంకట్ రావు,మన్నెపల్లి సాంబశివరావు,పట్వారీ శశిధర్,సంగారెడ్డి,యాదయ్య గౌడ్,,నర్సింహ గౌడ్,లక్ష్మీ




నారాయణ,ఖాజా,శివ,విష్ణు,సౌందర్య రాజన్,వాసు,కృష్ణ యాదవ్,కృష్ణ గౌడ్,విల్సన్,యలమంచి ఉదయ్ కిరణ్,రవి,వెంకన్న,శంకర్,వెంకటేష్ ముదిరాజ్,రవీందర్ రెడ్డి,నర్సింహ రెడ్డి,చెన్నయ్య సాగర్,వెంకట్ సాగర్,అంజన్న సాగర్,అమరేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నితిన్,శివానంద్ రెడ్డి,ఆదిత్య,రాంబాబు,చందనగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధు,సుధాకర్,యాదయ్య,సత్తి రెడ్డి,రెహ్మాన్,వెంకట్ రెడ్డి,సంజీవ రెడ్డి,శివ కుమార్,హనుమంతు,నర్సింహ,అంజి,రాంబాబు,వెంకట్ రెడ్డి,పొచ్చన్న,గణేష్,ప్రభు,బాబ్జి,హరి,మౌలానా,సర్దార్,నరేష్,అంజి,రవి,మల్లేష్,మహేష్,విష్ణు,కృష్ణ,ప్రభాకర్,కృష్ణ,సాజిద్,సయ్యద్ బాబా,భరత్,భీమ్ రావు,మోహన్ రెడ్డి,వెంకట్,ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు చంద్రమౌళి,వివేకానంద నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్,కార్తీక్ గౌడ్,మోహన్ తదితరులు పాల్గొన్నారు..

# హిందూ దేవాలయాల దగ్గరకు వస్తే ఊరుకునేది లేదు



శేరిలింగంపల్లి, మార్చి 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఈరోజు నానక్‌రామ్‌గూడ లోఉన్నటువంటి అతి పురాతనమైన 400 వందల ఏండ్ల చరిత్ర ఉన్న కాళికామాత దేవాలయ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని చూస్తుండగా దానికి నిరసనగా హిందువుల మనోభావాలు కాపాడడానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ తో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి స్థానికులకు ధైర్యం కల్పిస్తూ అక్కడ ప్రత్యేక పూజలు జరిపి భారతీయ జనతా పార్టీ తరఫున హైడ్రాధికారాలకు, ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేయడం జరిగింది .కర్చర్ల ఎల్లేష్ శేరిలింగంపల్లి 106 డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్.

# కమ్యూనిటి హెల్త్ సెంటర్ గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అప్ గ్రేడ్ పట్ల హర్షం

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి కాంగ్రెస్ నాయకుల సన్మానం...**



మాడ్గుల మార్చి 25 (నిజం చెపుతాం):హౌ హౌ మండల కేంద్రమైన మాడ్గుల లోని పిహెచ్ సి ని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి 12.70 కోట్ల రూపాయలు మంజూరు చేయడం పట్ల ఆమనగల్ మాజీ మార్కెట్ చైర్మన్ మాడ్గుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాదులో ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏర్పాటుకు నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నరసింహ్మ కు మండల ప్రజల తరపున ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓం ప్రకాష్ రెడ్డి,కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షుడు కొండల్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాది గిరి కొత్తపల్లి కాంగ్రెస్ నాయకులు ఇట్టే సాయి కుమార్ రెడ్డి నాయకులు సురేందర్ రెడ్డి, భరత్ గౌడ్,శ్రీను గౌడ్, జంగయ్య,దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం అవగాహన సదస్సు...

శేరిలింగంపల్లి, మార్చి 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి. జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగవారం రోజు నల్లగండ్ల లోని తన నివాస కాంగ్రెస్ పార్టీ ఆఫీసు లో రాజీవ్ యువ వికాసం కార్యక్రమం గురించి పార్టీ శ్రేణులకు అవగాహన సదస్సును నిర్వహించారు. దీనికి సీనియర్ నాయకులు, కంటెస్టెడ్ కార్పొరేటర్స్, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళ నాయకురాలు, యూత్ కాంగ్రెస్, మరియ ఎన్.ఎస్.యు.ఐ నాయకులందరు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యమంలో వి. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ నాయకులని ఉద్దేశించి యువతకు స్వయం ఉపాధిని పెంచడానికి తెలంగాణ ముఖ్యమంత్రి 'రాజీవ్ యువ వికాసం' కార్యక్రమం ప్రారంభించారని, దీనిపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలని నాయకులని సూచించారు. అలాగే నాయకులు అందరూ దీనిపై ప్రత్యేక దృష్టి సాధించి అర్హులు అందరినీ అప్లై చేసుకోవాల్సింది మరియు తెలియని వాళ్ళందరికీ తెలియచెప్పల్సింది గా కోరారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ నుండి సీనియర్ నాయకులు మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్ గౌడ్ , యూత్ కాంగ్రెస్ శేరిలింగంపల్లి జనరల్ సెక్రటరీ కదుకుంట్ల రాంబాబు , మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ రాయి కోటి శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు కె. నవీన్ కుమార్, చింతల సురేష్ యాదవ్ లు పాల్గొని విజయంతం చేశారు, కార్యక్రమాన్ని ఉద్దేశించి యూత్ కాంగ్రెస్ నాయకులు కదుకుంట్ల రాంబాబు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం అప్లికేషన్ కొరకు కులం, ఆదాయం సర్టిఫికెట్ రేషన్ కార్డు, పాన్ కార్డు మరియు పాస్ పోర్ట్ సైజ్




ఫోటో తప్పనిసరి అని, ఆదాయం సర్టిఫికెట్ కొత్త ఆర్థిక సంవత్సరాది అయ్యి ఉండాలి అని సూచించారు.

# షాద్ నగర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎన్ సిహెచ్ రంగస్వామి


**- రంజాన్, ఉగాది పండుగలను సంతోషంగా జరుపుకోవాలని పిలుపు**

షాద్ నగర్ నిజం చెపుతాం మార్చ్ 25 సామరస్యానికి ప్రతీక షాద్ నగర్ ప్రాంతమని, ఇక్కడ అందరూ కలిసిమెలిసి పండుగలను విశేషంగా జరుపుకోవడం సంతోషకరమని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) ఎన్. సిహెచ్ రంగస్వామి అన్నారు. మంగళవారం బుగ్గారెడ్డి గార్డెన్ లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశాన్ని స్థానిక పట్టణ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏసీపి ఎన్. సిహెచ్ రంగస్వామి హాజరయ్యారు. అదేవిధంగా ఈ శాంతి కమిటీ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సునీత, ఆయా రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖులు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, సీనియర్ నాయకులు, న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మైనార్టీ నేత జమృత్ ఖాన్, ముస్లిం మైనార్టీ యువత అష్రఫ్, పసుపుల ప్రశాంత్, అసద్ ముక్తార్ అలీ, ముబీన్ గోరి, అబ్దుల్ జామి, మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా, సీనియర్ జర్నలిస్ట్ మొయిజుద్దీన్, శాకీర్, రబ్బాని,సయ్యద్ మసూద్ అలీ, సర్వర్ పాషా, మన్సూర్, బీరప్ప, సురేష్. సాహెబ్, ఈ న్యూస్ హర్షద్, పటేల్ రోడ్ ఇసుఫ్, చోట అడ్డు, కాలెత్ ఖాన్, ఇర్ఫాన్ ఖాన్, భాస్కర్, మైదున్ మున్నా, కాలేజ్. రాజు, వీర్రపల్లి అన్వర్, గౌజాని, డీలర్ గౌస్, అసద్ బాయ్, వీర్రపల్లి మహబూబ్, సైఫ్, అన్వర్, మోల్ సబ్, మమ్మద్ షాకిర్, అలీ అజ్జు వై. డాక్టర్ ఇర్ఫాన్, ఎండి ఈసా, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు రంజాన్, ఉగాది పర్వదినాల నిర్వహణపై అనేక సూచన సలహాలు ఇవ్వడం జరిగింది. వీరిని ఉద్దేశించి ఎసిపి రంగస్వామి మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో హిందూ ముస్లిం సోదరులు ఎంతో ఆప్యాయంగా ఉంటారని స్నేహపూర్వకమైన వాతావరణం నెలకొని ఉంటుందని అభినందించారు. పండగల సమయంలో ఇరు వర్గాల నాయకులు ఒకరినొకరు గౌరవించుకుంటూ ఆయా కార్యక్రమాల్లో సంఘీభావంగా కలుసుకొని ఈ ప్రాంత గౌరవాన్ని మరింత ఇనుమడింప చేస్తారని ఇది ఎంతో మంచి విషయమని ఏసిపి రంగస్వామి వివరించారు. రంజాన్ ఉగాది పండుగల సందర్భంగా పోలీస్ శాఖ తరఫున తమ సహాయ



సహకారాలు ప్రజలకు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ఇరు వర్గాల పెద్దలు ప్రముఖులు ప్రజలు పోలీసు శాఖకు ఎంతో సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తమ వంతు సహకారం అందిస్తామని ఏసిపి రంగస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ విజయ్ కుమార్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్, కుందూరు, చౌదరిగుడ, కేశంపేట మండలాలకు చెందిన పోలీసు శాఖ అధికారులు సిబ్బంది హాజరయ్యారు..

# కాలభైరవ షాడోష (16)వ మహా హావాన మహోత్సవం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 25 (నిజం చెబుతాం )కాళీ సమేత కాలభైరవ మందిరం ఉప్పల్ బాగయత్ నందు 22వ తారీకు అష్టమి నుండి ప్రారంభమైన కాలభైరవ స్వామి మహా హవన మహోత్సవములు 25 వ తారీకు దశమి శ్రీ కాళీ సమేత కాలభైరవ స్వామి మందిరంలో విశేషమైన పూజలు జరుగుతున్నాయి కోట బాలకృష్ణ ఉషారాణి దంపతుల ఆధ్వర్యంలో కాలభైరవ మందిరంలో పూజా కార్యక్రమం వివరణ 25 మంగళవారం ఉదయం సుమారు 12:00 గంటలకు పువ్వులు పండ్లు తో అభిషేకం నిర్వహణ జరిగింది అనంతరం 16 సోడసి యోగిని మాతలకు (16) మందికి పూజ 1:00 గంటలకు యోగినీ సమేత కాలభైరవ మంత్ర హవనము 2-00 గంటలకు మహా నివేదన అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు జరిగాయి, అశేష భక్తజనం శ్రీ కాళీ సమేత కాలభైరవ స్వామివారి వారి పూజలో పాల్గొని కాళీ సమేత భైరవ కృపను పొందారు, అనంతరము కోట బాలకృష్ణ పంతులు ఆలయ అర్చకులు కన్నయ్య పంతులు రామకృష్ణ పంతులు భక్తులకు తీర్థ ప్రసాదాల తో పాటు దీవెనలను అందించారు, ఈ కార్యక్రమంలో కాలభైరవ దేవస్థానము కమిటీ సభ్యులు కాలభైరవుని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,



# మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం.**
**- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చ్ 25 ( నిజం చెపుతాం)నారాయణపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో మంగళవారం విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల పై షీ టీం పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షి టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య, జ్యోతి, కవిత లు మాట్లాడుతూ ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ పై అప్రమత్తంగా ఉండాలన్నారు. సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందనీ పేర్కొన్నారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మహిళల భద్రత మా ముఖ్య బాధ్యతనీ అన్నారు. ప్రతి ఒక్కరు చదువుపై దృష్టి సారించాలని, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిదనీ సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమైందని, మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా




మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా షి టీమ్ నెంబర్. 8712670398 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ యామిని, మరియు ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## త్వరలో బుడగ జంగాల స్మశాన వాటిక అభివృద్ధి పరుస్తాం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 25( నిజం చెబుతాం)నాచారం అన్నపూర్ణ కాలనీలోని బుడగ జంగాల స్మశాన వాటిక ఇప్పటివరకు కూడా ఇలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు చేయడానికి అనేక కష్టాలు పడాల్సి వస్తుంది సరైన దారి లేక పూర్తిగా పిచ్చి చెట్లతో నిండి ఎలాంటి వసతులు లేకుండా ఉన్నది. కావున ఈ స్మశాన వాటికను అభివృద్ధి పరచాలని లోనికి వెళ్లే దారి సిమెంటు రోడ్డు వేయాలని అలాగే బర్నింగ్ ప్లాట్ఫారం ఏర్పాటు చేయాలని స్నానాల గదులు బట్టలు మార్చుకునేందుకు గదులు అలాగే ఒక బోరు అలాగే లైట్లు ఏర్పాటు చేయాలని బుడగ జంగాల వెల్ఫేర్ అసోసియేషన్ వారు రమేష్ మంగళవారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తప్పకుండా తొందరలోనే స్మశాన వాటికకు నిధులు తీసుకొస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె.నర్సింహా. వి.కిష్టయ్య ఏ.నరసింహ కె.శంకర్ లడ్డు శివ రామ్ టీ.కృష్ణ వి.సుధాకర్ సి.మల్లేష్ కె.రాము వి.శ్రీకాంత్ ఏ రాహుల్. తదితరులు పాల్గొన్నారు

## చలివేంద్రం ప్రారంభించిన ఆర్డీవో



తలమడుగు మర్చి 25 ( నిజం చెపుతాం ) : తలమడుగు మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయం లో నూతన చలివేంద్రాన్ని మంగళవారం జిల్లా ఆర్డీవో రాథోడ్ రమేష్ చేతుల మీదుగా ప్రారంభించారు ఎండ తీవ్రత ఎక్కువ అవ్వడం వల్ల ప్రతి నిత్యం కార్యాలయానికి వచ్చే అర్జీదారులను దృష్టిలో ఉంచుకొని ఈ చలివేంద్రం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఎమర్వో రాజ్ మోహన్ మాట్లాడుతూ నిత్యం పనుల మీద వచ్చే ప్రజలకు తగినంత సదుపాయాలు సౌకర్యాలు కల్పించాలనే ఉ ద్యేశం తో చలివేంద్రం ను ఏర్పాటు చెయ్యడం జరిగిందని ప్రజలు అర్జీదారులు దీనిని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ ప్రభాకర్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ రోహిదాస్ జూనియర్ అసిస్టెంట్ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## వైభవం గా శబరిమత ఆలయ వార్షికోత్సవం



తలమడుగు మర్చి 25( నిజం చెపుతాం ) : తలమడుగు మండలం పల్లీకే గ్రామం లో గల శబరిమత 37 వ ఆలయ వార్షికోత్సవమును భక్తులు గ్రామస్తుల కన్నుల పండగ గా నిర్వహించారు. ఈ సందర్బంగా ఉదయం నుండే ప్రత్యేక పూజది కా ర్య క్ర మ ం ల ు నిర్వహించారు శబరి మాత దర్శనానికి ఉదయం నుండే భక్తులు క్యూ కట్టి తల్లిని దర్శించుకున్నారు పల్లీకే గ్రామం తో పాటు చుట్టూ పక్కల గల గ్రామల ప్రజలు భక్తులు సైతం పూజలో పాల్గొన్నారు మహిళలు మంగళ హారతులతో శబరి మాత పల్లకి ని ఊరి ప్రధాన విధుల గుండా ఊరేగించారు భజన కళాకారుల భజన బృందాల సభ్యులు ఆలపించిన భక్తి గీతాలు అందరిని ఆకట్టుకున్నాయి అమ్మ శరణు శబారమ్మా శరణు అంటూ భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు పిల్లలు పెద్దలు భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం లో సామాజిక కార్యకర్త మౌనిష్ రెడ్డి గ్రామ పెద్దలు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు

## ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి



తుంగతుర్తి మార్చ్ 25 నిజం చెపుతాం తుంగతుర్తి నియోజకవర్గంలో ఎండిపోయిన రైతుల పంటలకు ప్రభుత్వం ఎకరాకు 25వేల రూపాయల నష్ట పరిహారం అందించాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు మంగళవారం మండల పరిధిలోని సింగారం తండా గ్రామపంచాయతీలో ఎండిన రైతు పొలాలలో గిరిజనులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎస్సారెస్పీ జలాలు పూర్తిస్థాయిలో గిరిజన పొలాలకు అందకపోవడముతో ఎండిపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు ఎకరం పొలం గల రైతులకు 25 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి పద్మ శంకర్ నాయక్ చందు నాయక్ నాగు నాయక్ గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# మహిళలు వినూత్న ఆలోచనలతో వ్యాపార రంగంలో ముందుకు సాగాలి...


**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**
**- మహిళలు అంటేనే పొదుపు, పొదుపు అంటేనే మహిళలు.**
**- మహిళ సమాఖ్య సభ్యులకు ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందేలా చూస్తాం.**





నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 25 ( నిజం చెపుతాం)వ్యాపార రంగంలో మహిళలు వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. నారాయణ పేట జిల్లా కేంద్రం సమీపం లో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించడం, దేశంలోనే మహిళా సమాఖ్య ద్వారా నడిపే మొదటి పెట్రోల్ బంక్ ఇదే కావడంతో నారాయణ పేట జిల్లాకు ఎంతో పేరు, ప్రఖ్యాతలు వచ్చాయని, నిజంగా ఇది జిల్లా మహిళలు సాధించిన గొప్ప విజయమని కలెక్టర్ తెలిపారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో మంగళవారం జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా మహిళా సమాఖ్య సభ్యులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు వ్యాపార రంగ%శీ%లో రాణిస్తారని, పొదుపు అంటేనే మహిళలు, మహిళలు అంటేనే పొదుపు అనే నానుడి ఉందన్నారు. అయితే మహిళలు వ్యాపార వేత్తలు గా ఎదగడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులు,రైస్ మిల్లులు, సోలార్ పవర్ ప్లాంట్స్ ఇస్తోందని తెలిపారు. మహిళలు ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు. మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్ ఏర్పాటుతో నారాయణ పేట జిల్లాకు దేశ వ్యాప్తంగా మంచి గుర్తింపు వచ్చిందని, అదే విధంగా ఇంకా ఏదైనా వినూత్నంగా ఆలోచించి వ్యాపార పరంగా జిల్లా మహిళా సమాఖ్య మరో ముందడుగు వేయాలని ఆమె కోరారు. జిల్లా సమాఖ్య సభ్యులు అందరూ చర్చించి ఇంకా వేరే ఏదైనా వ్యాపారం చేయాలని అనుకుంటే డిఆర్ డీఏ కు తెలపాలన్నారు. మహిళా సమాఖ్యల సభ్యులకు తాము అండగా ఉంటామని, ప్రభుత్వ పరంగా అన్ని సహాయ సహకారాలు అందేలా చూస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ భరోసా ఇచ్చారు. మక్తల్ లోనూ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ను ఏర్పాటు చేయాలని ఉందని, మక్తల్ ఎంపీడీఓ కార్యాలయం పక్కన ప్రభుత్వ స్థలం ఉందని, ఆ స్థలం సమాఖ్య కు ఇప్పిస్తే అక్కడ తాము పెట్రోల్ బంక్ ను ఏర్పాటు చేసుకుంటామని మక్తల్ మండల మహిళా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు కలెక్టర్ ను కోరారు. స్పందించిన కలెక్టర్ జిల్లాలో రెండో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తే మంచిదే అని, కానీ హైవే పక్కన స్థలంలో ఏర్పాటు చేస్తే బావుంటుందని చెప్పారు. మక్తల్ లో ఎంపీడీఓ కార్యాలయం పక్కన ఉన్న ప్రభుత్వ స్థలం విషయమై తాను మక్తల్ తహసిల్దార్, ఎంపీడీఓ లతో మాట్లాడి వివరాలు తెప్పించు కుంటానని ఆమె తెలిపారు. మహిళలు సూపర్ మార్కెట్, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, ప్రైవేట్ స్కూల్ ఏర్పాటు, మహిళలు తయారు చేసే ఉ త్పత్తులను ఆన్ లైన్ మార్కెటింగ్ చేయడం లాంటి వ్యాపారాలను ఎంచుకోవాలని కలెక్టర్ సూచించారు. గతంలో జిల్లాకు చెందిన మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు ఓ వెబ్ సైట్ ఉందని, ప్రస్తుతం ఆదే వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ విక్రయాలు చేయవచ్చని తెలిపారు. వారం రోజులు సమయం తీసుకుని ఏ వ్యాపరమైతే బావుంటుంది అని బాగా ఆలోచించిన తర్వాతే మరోసారి నిర్వహించే జిల్లా మహిళా సమాఖ్య సమావేశంలో అభిప్రాయం చెప్పాలని ఆమె సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ ను జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చంద్ర కళ శాలువా, ్ఞపికతో సన్మానించారు. అలాగే జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులతో పాటు అన్ని మండలాల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులను జిల్లా కలెక్టర్ జ్ఞాపిక, శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మొగులప్ప, అడిషనల్ డి ఆర్ డి ఓ అంజయ్య, జిల్లా సమాఖ్య కార్యదర్శి, కోశాధికారి, అన్ని మండలాల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## లక్ష్మణ చందా లో "ఒకే దేశంబి ఒకే ఎన్నిక" కార్యక్రమ సభ



నిర్మల్ డివిజన్ ప్రతినిధి, మార్చి 25 ,(నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా, లక్ష్మణ చందా మండల కేంద్రంలో మంగళవారం రోజున బీజేపీ పార్టీ తలపెట్టిన ఒకే దేశం, ఒకే ఎలక్షన్కార్యక్రమం యొక్క సమావేశం రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో మండల అధ్యక్షులు చిన్నయ్య ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దేశాలలో ఒకేసారి ఎలక్షన్స్ జరగడం విశేషం. దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ఒకే దేశం ఒకే ఎలక్షన్ అనే నినాదంతో ముందుకు సాగుతుంది. ఈ విధంగా ఆర్థిక పరంగా కూడా బలపడుతుందని, మధ్య మధ్యన ఎలక్షన్స్ రావడం మూలంగా జరిగే అభివృద్ధి పనులలో ఆటంకం కలుగుతుందని, తద్వారా ప్రజలకు అందే సంక్షేమ పథకాలు, మరియు అభివృద్ధి కార్యక్రమాలు వాయిదా పడుతున్నాయని, ఒకే దేశం ఒకే ఎన్నిక ఉంటే దేశమంతట ఒకేసారి ఎన్నికలు జరుగుతాయని వారు మాట్లాడారుఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి సత్యనారాయణ గౌడ్, ఓఎన్ఓఈ కన్వీనర్ చంద్రమోహనరెడ్డి, కో కన్వీనర్ రమణ గౌడ్, మాజీ ఎంపీపీ అద్వాల పద్మ రమేష్,జిల్లా కౌన్సిల్ మెంబెర్ రంజిత్, మాజీ సర్పంచ్లు ముత్యం రెడ్డి,రాంరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు మాజీ ఎంపిటిసి బన్నెబోయిన పోశెట్టి, శ్రీధర్ రెడ్డి, రాజేశ్వర్, రవీందర్ గౌడ్, అశోక్, రాజు, గంగాధర్, శ్రీనివాస్,నరేష్, మరియు బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు హాజరు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## రాజకీయ ఒత్తిళ్లకు బ(ది)లి అవుతున్న అధికారులు..!

**- ఏ అధికారులు వచ్చిన కాల పరిమితి గడవకముందే బదిలీలు.**
**- నువ్వెంత అంటే నువ్వెంత మధ్యలో అధికారులు బలి.**



నిర్మల్ డివిజన్ ప్రతినిధి,మార్చి25.(నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండల కేంద్రంలో ఏ అధికారులు వచ్చిన కాలపరిమితి గడవకముందే బదిలీలు అవుతున్నారు. ఎందుకు అన్న అంశంపై ప్రతి గ్రామంలో చర్చనీయంగా మారింది. మండల కేంద్రంలోని అధికార పార్టీల నేతలు నాది నెగ్గాలని ఒక పార్టీ అంటే, ఏ లేదు నాదే నెగ్గాలని ఇరు పార్టీలు మధ్యలో అధికారులు బలవుతున్నారు. ఎవరి మాట వినాలో అర్థం కాక అధికారులు నాన తంటాలు పడుతున్నట్లు తెలిసింది. ముఖ్య నేతలు ఒకరు ఇద్దరు నాయకుల తో కాకుండా మండలంలోని కొంతమంది నాయకులతో సమావేశం జరిపి నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది అన్నది వారి ముఖ్య ఉ ద్దేశం. అధికారులు పదిసార్లు వారి పని చేసి ఒక్కసారి వారి పని చేయకపోతే అక్కడ బలి(బదిలీ) కావాల్సిందేనని తాజాగా తెలిసిన సమాచారం. చిన్న పని నుండి పెద్ద పని వరకు తప్పనిసరిగా చేయాల్సిందే? లేకపోతే బదిలీ తప్పనిసరి? ఇక్కడ. ఇక్కడ ఏ పార్టీ అధికారంలో ఉంటే వారికి సంబంధించిన వారినీ తీసుకురావడం గత ప్రభుత్వం నుండి ఆనవాయితీగా వస్తున్నట్లు తెలిసింది. ఇలా అయితే ప్రజా పాలన ఏవిధంగా అవుతుందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ఎంత మంచిగా పని చేసినా వారిని ఏదో విధంగా ఇరికించి బదిలీలు చేపిస్తున్నట్లు బహిరంగంగా చర్చలు, గుసగుసలు జరుగుతున్నాయి. ఇక మీదట అందరి సలహాల, కోరికల మేరకు నిర్ణయాలు తీసుకుంటే బాగుంటది అని, స్థానికులు మరియు ప్రజలు తెలుపుతున్నారు.

## శ్రీ అరవిందో ధ్యాన మందిర వారోత్సవాలను విజయవంతం చేయాలి



గరిడేపల్లి మార్చి 25 (నిజం చెపుతాం)ఏప్రిల్ ఒకటి నుండి గడ్డిపల్లి లో జరిగే శ్రీ అరవిందో ధ్యాన మందిర 53వ వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని కమిటీ ముఖ్య నిర్వాహకులు ఘంటా సుధాకర్ రెడ్డి, సుందరి నాగేశ్వరరావు తెలిపారు. గడ్డిపల్లి గ్రామంలో మంగళవారం రోజు ఏడు గ్రామాల పెద్దలతో సమావేశం నిర్వహించి ఏప్రిల్ 1 నుండి 4 వరకు వారోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో మేకల శోభన్ బాబు, రామినేని వెంకటేశ్వర్లు, శానం వీరభద్రయ్య, బచ్చు కృష్ణయ్య, సైదయ్య, ఉపేందర్, ఆర్తి శ్రీనివాస్ వీరయ్య, పోలా జానకి రామయ్య, అనంత మహేష్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనిధి రుణ బకాయిలను త్వరితగతిని చెల్లించాలి



నిర్మల్ కలెక్టరేట్ మార్చి 25 (నిజం చెబుదాం ప్రతినిధి) శ్రీనిధి రుణ బకాయిల వసూలును త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శ్రీనిధి రుణాలపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నిర్దిత గడువులోగా శ్రీనిధి రుణాల వసూలు ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశించారు. మండలాల వారిగా మహిళా సంఘాల సంఖ్య, మంజూరు చేసిన రుణాలు, ఇప్పటివరకు సంఘాలు చెల్లించిన బకాయిలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి డిఆర్డీఓ శ్రీనివాస్, మెప్మా పిడి సుభాష్, శ్రీనిధి ప్రాంతీయ సమన్వయకర్త సరిత, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభకి ముమ్మర ఏర్పాట్లు

హుజూర్ నగర్ మార్చి 25 నిజం చెపుతాం న్యూస్ సభా స్టలిని పరిశీలించినజిల్లా కలెక్టర్తేజస్ నంద్ లాల్ పవార్ హుజూర్ నగర్ పట్టణంలో ఉగాది పర్వదినాన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా సన్న బియ్యం పంపిణి కార్యక్రమానికి ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం హుజర్ నగర్ పట్టణంలో ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లను జిల్లా ఎస్పి నరసింహ తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సభా జరిగే ప్రాంగణం పరిశీలిస్తూ హెలిప్యాడ్ దిగే వద్ద విద్యుత్ స్టంబాలు తొలగించి ఆ లైన్ లో ఉన్నా విద్యుత్ సరఫరా ను వేరే రూట్ లో సరఫరా చేయాలని , హెలిప్యాడ్ నుండి సభా వేదిక వరకు అప్రోచ్ రోడ్డును వేయాలని,బారికేడ్లు నిర్మించాలని తెలిపారువిఐపి, అధికారుల పార్కింగ్ లను పరిశీలించారు.హెలిప్యాడ్ ను, అప్రోచ్ రోడ్లు 27 వ తారీఖు సాయంత్రం లోపు పూర్తి చేయాలని తెలిపారు.ప్రజలు ఎక్కువ గా వస్తారు కాబట్టి ట్రాఫిక్ సమస్య లేకుండా పలు చోట్ల పార్కింగ్ స్థలాలను పరిశీలించారు.పార్కింగ్ స్థలాలకి వెళ్లే రోడ్లలో గుంటలు పూడ్చి,రోలింగ్ ద్వారా చదును చేయాలని, దారి పొడువునా ఏమైనా చెట్ల కొమ్మలు అడ్డు వస్తే తొలగించాలని, పార్కింగ్ లో ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి పార్కింగ్ లో రెండు దారులు తయారు చేయాలని





మున్సిపల్ కమిషనర్ కి సూచించారుతదుపరి హుజూర్ నగర్ ఆర్డీఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పట్లపై కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ హెలిప్యాడ్, పార్కింగ్, వి ఐ పిలకు ప్రోటోకాల్,సభవేదిక వద్ద తహసీల్దార్ లకి ఇంచార్జి విధులు కేటాయించామని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఎండకాలం కాబట్టి ప్రజలకోసం చల్లని త్రాగునీరు, మజ్జిగ ఏర్పాట్లు చేయాలని ప్రతి సెక్టార్ కి ఎంపిడిఓ /ఎంపిఓ ఇంచార్జి గా ఉంటూ పంచాయతీ సెక్రటరీలను సపోర్ట్ గా ఉంచుకుంటూ గ్రామ పంచాయతీ సిబ్బంది సహాయంతో సభకు వచ్చిన ప్రజలకి త్రాగునీరు, మజ్జిగ అందజేయాలని తెలిపారు.అధికారులు ఐడి కార్డులు ధరించాలని అన్నారు. సమాచార శాఖ ద్వారా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారుఈ కార్యక్రమం లో ఆర్డీఓ లు శ్రీనివాసులు, సూర్యనారాయణ, తహసీల్దార్లు నాగార్జున రెడ్డి,కమలాకర్, మంగా, జ్యోతి, కవిత, సైదులు, సురేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టోల్గేట్ విషయంపై అఖిలపక్ష పక్ష నాయకుల సమావేశం



గరిడేపల్లి మార్చి 25 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని ఎమ్మెస్ భవన్లో అఖిలపక్ష సమావేశం నిర్వహించినట్లు సిపిఎం మండల కార్యదర్శి యాకూబ్ తెలిపారు. మంగళవారం రోజు జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంజన్ రెడ్డి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ నాయక్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా అందరం కలిసి టోల్గేట్ విషయంలో ఉన్నత అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి50 కిలోమీటర్ లోపు టోల్గేట్ రుసుము లేకుండా మన మండలాన్ని తీసుకోవటం కోసం అన్ని రాజకీయ పక్షాలు ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు. ఈనెల 27వ తారీఖు న మిర్యాలగూడ, నేరేడుచర్ల, గరిడేపల్లి మండలాలకు సంబంధించిన అఖిలపక్ష నాయకులందరూ హాజరై టోల్గేట్ విషయంలో అక్కడే చర్చించి ఆందోళన చేయుటకు నిర్ణయం జరిగినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ వీరం రెడ్డి షంబి రెడ్డి, మాజీ ఎంపీటీసీ పెండెం వీరయ్య, బిజెపి మండల నాయకులు జెనిగల శ్రీనివాస్, చిత్తలూరు సోమయ్య, సిపిఎం పార్టీ నాయకులు దోసపాటి భిక్షం, సిపిఐ పార్టీ జిల్లా నాయకులు సుధాకర్ రెడ్డి, పెండెం ముత్యాలు, చామకూరి అంజి, తెలుగుదేశం పార్టీ నాయకులు కీసర నాగయ్య, వ్యాపారులు గేల్లి సతీష్, పైడిమర్రి నరసింహారావు, గుండు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్ర స్వామి దేవాలయం ప్రారంభం..

**- ఏప్రిల్ 1 నుండి 3 వరకు విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు.**

**- ఆలయ కమిటీ చైర్మన్ పొనుగోటి భుజంగరావు తెలిపారు.**

నేరేడుచర్ల మార్చి 25 ( నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఏప్రిల్ 1 నుండి 3 వరకు విగ్రహ ప్రతిష్ట మహొూత్సవాలను అత్యంత వైభవంగా ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించడానికి ఆలయ కమిటీ ఏర్పాట్లు చేశారు, వేద పండితులు ఇరువంటి నరేంద్ర శర్మ, రేవూరి శివకుమార్ శర్మ, ఇరువంటి వెంకటరమణ శర్మ, సత్యనారాయణ శర్మ, జున్నాబట్లకిషోర్ శర్మల ఆధ్వర్యంలో శ్రీసీతారామచంద్రస్వామి, లక్ష్మణ, ఆంజనేయ ,ద్వారపాలక గణపతి, సుబ్రహ్మణ్య, జీవద్వజ ,పెద్ద ఆంజనేయస్వామి ,ముత్యాలమ్మ, పోతురాజు శిఖర ప్రతిష్టలు నిర్వహించనున్నారు, ఏప్రిల్ 1న విగ్నేశ్వర పూజ ,పుణ్యావాచనము గోపూజ, రక్షాబంధనము, దీక్ష ధారణ పంచాంగవ్యపాసన, అగ్ని మదిన, అగ్ని ప్రతిష్ట, వాస్తు పూజ, వాస్తు హెూమం, పర్యగ్నికరణ, సర్వతోభద్ర మండపారాధనలు, పూజలు, హెూమములు, చతుర్వేద పారాయణాలు, విగ్రహాల ఊరేగింపు, మూలమంత్రానుష్టానములు, మృత్యు గ్రహణ, అంకురారోపణ, నీరాజన మంత్ర పుష్పము తీర్థ ప్రసాద వినియోగం, ఏప్రిల్ 2న పంచామృతాభిషేకాలు జలాధివాసము, బలి, హెూమములు, దాన్యాశయ్యాధివాసములు, ఏప్రిల్ 3న యంత్ర ప్రతిష్టాపనలు, బింబ ప్రతిష్టాపనలు, ధ్వజస్తంభ ప్రతిష్టాపన, కళ్యాణ్యాసము, కళా హెూమము, దృష్టి దేను దర్శనము, ప్రధమ పూజా స్వామి వారి దర్శనము, మహా పూర్ణాహుతి, శాంతి కళ్యాణము, మమధాశీర్వచనం, అనంతరం మహా అన్న ప్రసాద వితరణకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ పొనుగోటి



భుజంగరావు, కార్యదర్శి అరి బండి శ్రీ రామయ్య, కోశాధికారి కట్ట శ్రీనివాసరావు లు తెలిపారు, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఈ ప్రతిష్ట మహొూత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘము కోశాధికారి గా ఆలేటి వెంకట లక్ష్మి ఎన్నిక



హుజూర్ నగర్ మార్చి 25 నిజం చెపుతాం న్యూస్ హుజుర్ నగర్ పట్టణ మహిళా సంఘము ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘము కోశాధికారి గా ఆలేటి వెంకట లక్ష్మి ఏకగ్రీవం గా ఎన్నికైన్నారు! ఉపాధ్యక్షురాళ్లు గా ఝన్సీ, జ్యోతిరమాదేవి, సహాయ కార్యదర్శులు గా శ్యామల, మణి, పుష్ప, అనురాధ లు ఎన్నికైన్నారు! ఈ కార్యక్రమం లో సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘము అధ్యక్షురాలు గరినే ఉమా శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి విజయలక్ష్మి పాండు, వంకాయల పద్మావతి, పొత్తుముత్తు సోమ లక్ష్మి, ఓరుగంటి నరసింహ రావు, గరినే శ్రీధర్, మాశెట్టి అనంతరాములు, బచ్చు రామారావు, పెండేల నాగరాజు, కరాల పాపారావు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు,ఓరుగంటి పాండు తదితరులు పాల్గొన్నారు

## సీతారామ కళ్యాణానికి గోటి తలంబ్రాలు సిద్ధం

**- కార్యక్రమంలో పాల్గొన్న వివిధ గ్రామాల మహిళా భక్తులు**

గరిడేపల్లి మే 25 (నిజం చెపుతాం) మండలంలో వచ్చే నెలలో జరగబోయే శ్రీ సీతారాముల కళ్యాణానికి ముందస్తుగా గోటితో ఓలుస్తున్న తలంబ్రాలను మహిళలు సిద్ధం చేస్తున్నారు. మంగళవారం రోజు మండలంలోని గరిడేపల్లి, ఎల్బీనగర్, అబ్బిరెడ్డిగూడెం, కల్మలచెరువు పలు గ్రామాల్లో రామాలయాల్లో మహిళలు వరి ధాన్యాన్ని గోటితో వలసి సహజ సిద్ధంగా తలంబ్రాలను చేస్తూ స్వామివారి సేవలో తరిస్తున్నారు. జగత్ కల్యాణంలో అతి పవిత్రంగా భావించి గోటి తలంబ్రాలను తమ పంట పొలాల్లో పండించిన వరి ధాన్యాన్ని గోటితో వలసి, గోటి



తలంబ్రాలను దేవుడు కల్యాణానికి సమర్పిస్తే పుణ్యఫలం దక్కుతుందని వారి నమ్మకం. ఈ కార్యక్రమంలో పండితులు కొంపల్లి కృష్ణశాస్త్రి, విజయ్, వెంకటాచారి, మహిళలు పాల్గొన్నారు.

## మై హెూమ్ సిమెంట్ ఫ్యాక్టరీలో 25వ బ్రహ్మోత్సవ కార్యక్రమం



హుజూర్ నగర్ మార్చి 25 నిజం చెపుతాం న్యూస్ మేళ్లచెరువు గ్రామం మై హెూమ్ సిమెంటు ఫ్యాక్టరీలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి 25వ బ్రహ్మోత్సవ మరియు పూర్ణాహుతి కార్యక్రమం భాగంలో చిన్న జీయర్ స్వామితో మై హెూమ్ ఫ్యాక్టరీ మేనేజ్మెంట్ రామ్మోహన్ రావు తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎరగని నాగన్న గౌడ్ సూర్యాపేట జిల్లా ఐఎన్టియుసి నాయకులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి హుజూర్నగర్ నియోజకవర్గ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య హుజూర్నగర్ మండల ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు మెళ్ళచెరువు ముక్కంటి ఈ కార్యక్రమంలోతదితరులు పాల్గొన్నారు

## బూరుగడ్డ దేవాలయంలో శ్రీ ఆంజనేయ స్వామికి అభిషేక కార్యక్రమం



హుజూర్ నగర్ మార్చి 25 నిజం చెపుతాం న్యూస్బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహెూర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమమును ఈరోజు బహుళ ఏకాదశి 30-03-2025 మంగళవారం సమయము ఉదయం 9-00 గంటలకు జరిగినది, ఈ కార్యక్రమానికి సహకరించినవారు:-గోపగాని యాదగిరి ధర్మపత్ని మాధవి లత దంపతులు. మమునూరు వెంకటేశ్వర్లు ధర్మపత్ని రాణి దంపతులు. మంచాల శ్రీధర్ ధర్మపత్ని కవిత దంపతులు, మార్కాపురం శంకర్ ధర్మపత్ని ఉమా దంపతులుఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు:- గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్. వేముల నరసింహారావు. కోలా కృష్ణ ప్రసాద్. పెనుబేల్లి హనుమంతరావు. మేరిగా కవిత, మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, మరియు వడ్రణపు నర్సయ్య. అంకతి నాగేంద్రరావు. యరగాని నరసింహారావు. బత్తిని వీరబాబు. యరగాని మధు. గురవయ్య. వెంకన్న. అనిల్. గౌతమ్. నర్సిరెడ్డి. ముడుంబై లక్ష్మీ. అనసూర్యమ్మ. ఉషారాణిశ్వేత. కావ్య ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## బిఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా తడికల శివకుమార్ నియామకం..



భద్రాచలం మార్చి 25 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడుగా తడికల శివకుమార్ ను బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మందా ప్రభాకర్ నియమించారు. బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమీక్షా సమావేశానికి ముఖ్య అథిదిగా హాజరైన ఆయన ఈ మేరకు ఆదేశాలు జారీచేశారు. కొత్తగూడెం పట్టణంలోని లేపాక్షి హెూటల్ మీటింగ్ హాల్ లో సోమవారం నాడు జరిగిన కార్యక్రమం ద్వారా ఈ నియామకం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎస్సిఎస్టిబిసి మత మైనారిటీల రాజ్యాంగ హక్కులు ప్రమాదంలో ఉన్నాయని, వారి హక్కులకు బిఎస్పీ రాజ్యాంగ రక్షణ, అమలు పోరాటం బాసటగా ఉంటుంది అని తెలియజేశారు. ప్రజాస్వామ్య శక్తులన్నీ రాజ్యాంగ రక్షణ కొరకు బిఎస్పీ తో కలసి రావాలని పిలుపునిచ్చారు. నూతనంగా జిల్లా అధ్యక్షుడు గా నియమించ బడిన తడికల శివకుమార్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ , పార్టీ కల్పించిన ఈ సదవకాశాన్ని వినియోగించుకుని,పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ సంధర్భంగా నూతనంగా జిల్లా అద్యక్షుడిగా నియమించ బడిన తడికల శివకుమార్ మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర అద్యక్షులు మందా ప్రభాకర్ కి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శక్తిమేరకు కృషి చేస్తానని అన్నారూ. ఈ కార్యక్రమం లో జిల్లా పరిధిలో ని బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు డైరీ నీ తాసిల్దార్ సైదులు గౌడ్ కి అందజేసిన

**- పి ఆర్ టియు మండల శాఖ ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు**

నేరేడుచర్ల మార్చి 25(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల పి ఆర్ టి యు మండల శాఖ ప్రధాన కార్యదర్శి మాతాంగి సైదులు ఆధ్వర్యంలో నేరేడుచర్ల ఎమ్మార్వో ఎస్ సైదులు గౌడ్ కి 2025 నూతన సంవత్సర డైరీ ని అందించారు పిఆర్టియు నూతన డైరీని స్వీకరించిన తర్వాత మాట్లాడుతూ పిఆర్టియు సంఘం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం సమస్యల సాధన కోసం బాగా కృషి చేస్తుందని తెలియజేశారు అదేవిధంగా డైరీ ని నాకు అందించినందుకు మండల శాఖ నాయకుల కృతజ్ఞత తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పిఆర్టియు సంఘం నిరంతరం ఉపాధ్యాయుల సమస్యల సాధనలో ముందుంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కట్టా శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షు లు కీసర ప్రసాద్ మండల నాయకులు మూలగుండ్ల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం



ల్లాడ

మార్చ్ 25 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కల్లూరు గర్ల్స్ హై స్కూల్ నందు చట్టాలపై వాటికున్న హక్కులపై సమాచార హక్కు చట్టం వినియోగదారుల హక్కు చట్టం ఫోక్ షో చట్టం సైబర్ నేరాలు ఆన్లైన్లో మోసాలు విద్యాహక్కు చట్టం తదితర చట్టాలపై అవేర్నెస్ మీటింగు పెట్టుటకు అవకాశం ఇవ్వండి అని అడగగా వెంటనే స్పందించి హై స్కూల్ హెచ్ ఎం పర్మిషన్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అదేవిధంగా ఆడపిల్లల పని చేసే ప్రదేశాలలో ఇంటర్నల్ కమిటీ ఉండాలి అని అడగగా వెంటనే స్పందించి కమిటీ ఫామ్ చేస్తానని చెప్పినటువంటి హెచ్ఎం కు ధన్యవాదాలు యొక్క అవేర్నెస్ మీటింగ్లు పాల్గొనటానికి వచ్చినటువంటి టీచర్స్ ఆర్ వసంత ఏ అనిత ఎస్సార్ రమేష్ పి జ్యోతి బి సరోజినీ కే తులసి బి వెంకటలక్ష్మి ఎం సునీత తదితర టీచర్స్ పాల్గొనడం కూడా జరిగినది ఏప్రిల్ మూడో తారీకు కల్లూరు గర్ల్స్ హై స్కూల్ నందు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతున్నది ఇట్లు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ అధ్యక్షులు

## చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం...



తల్లాడ మార్చ్ 25 (నిజం చెప్తాం) ఖమ్మం జిల్లా పెనుబల్లి గవర్నమెంట్ హాస్పిటల్ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం డాక్టర్స్ మర్యాదపూర్వకంగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ ఎనమల రుక్మిణి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తేళ్లూరి చిన్న ఏసు అదేవిధంగా హాస్పిటల్ రోజుకు ఓపీలు ఎన్ని బెడ్స్ ఉన్నాయి డాక్టర్స్ ఎంతమంది ఉన్నారు సిస్టర్స్ ఎంతమంది పేషెంట్లని ఎలా చూస్తున్నారు అనే కొన్ని ముఖ్యమైన విషయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది అదేవిధంగా ఇంటర్నల్ కమిటీ హాస్పిటల్ నందు కమిటీ ఫామ్ చేయాలని వెంటనే స్పందించి కమిటీ ఫామ్ చేస్తామని చెప్పినటువంటి హాస్పిటల్ సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నాము ఇట్లు ఇట్లు ఫౌండేషన్ టీం

## పేద ముస్లింలకు రంజాన్ తోఫాల పంపిణీ...

### - ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం

బోనకల్, మార్చి 25. నిజం చెపుతాం:బోనకల్ మండల కేంద్రం లో నూతనంగా నిర్మించిన మసీదులో మంగళవారం ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా 400 మంది పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ సందర్భంగా తోఫా(పండుగ సామాగ్రి)పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ మాట్లాడుతూ ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ,ప్రభుత్వం కూడా ముస్లింల సంక్షేమం పట్ల, అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారించి బడ్జెట్ కేటాయించాలని కోరారు. ముస్లింలకు రాజీవ్ వికాస్ రుణాలలో ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముస్లింలకు రిజర్వేషన్ నాలుగు శాతం నుండి 12



శాతానికి పెంచాలని, ముస్లింలకు సబ్ ప్లాన్ ప్రకటించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు . ఈ సందర్భంగా మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా మాట్లాడుతూ ఈనెల 28వ తారీకు శుక్రవారం సాయంత్రం మండల కేంద్రం నందు రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నామని, ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ని ఆహ్వానిస్తున్నామని తెలిపారు.అన్ని గ్రామాల ముస్లిం సోదరులు , మండల అధికారులు అన్ని పార్టీల మండల ప్రతినిధులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శి గౌసుద్దీన్ మాట్లాడుతూ ముస్లిం ఐక్య సంఘం యొక్క లక్ష్యాలను, ఆశయాలను వివరించారు .ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం గౌరవ సభ్యులు జానీ పాషా, సెంట్రల్ కమిటీ సభ్యులు జానీమియా ,మండల ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా, ఉపాధ్యక్షులు షాజహాన్, బోనకల్ మజీద్ కమిటీ అధ్యక్షుడు మీరా సాహెబ్ ,కమిటీ సభ్యులు రఫీ,దస్తగిరి ,బాబు, రంజాన్, షరీఫ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా అనేకమంది ముస్లిం సోదర, సోదరీమణులు పాల్గొని తోఫా ను అందుకున్నారు .

## మండల కేంద్రంలో వికలాంగుల ధర్నా..అర్హులందరికి లోన్లు ఇవ్వాలి

### - మండల వ్యాప్తంగా 400 దరఖాస్తులు
### - 250 మంది దరఖాస్తుదారులు అర్హతగా గుర్తింపు

బోనకల్ మార్చి 25 నిజం చెపుతా%శీ%:బోనకల్ మండల రైతు వేదికలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికలాంగుల సబ్సిడీ లోన్ల ను లాటరీ పద్ధతి ద్వారా తీయడం జరిగింది, 400 మంది దరఖాస్తు చేసుకున్నగా 250 మంది అర్హులుగా గుర్తించారు, అందులో ముగ్గురికి మాత్రమే లాటరీ ద్వారా ఎంపిక చేయడంతో , మిగిలిన వికలాంగు దరఖాస్తుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా



నినాదాలు చేస్తూ బోనకల్ ,ఖమ్మం ప్రధాన రహదారిపై బైటాయించారు , కొంత గందరగోళం నెలకొన్న తర్వాత అర్హులందరకు లోన్లు ఇవ్వాలని నినాదాలు చేశారు. ట్రాఫిక్ అంతరాయం కలగడంతో పోలీస్ సిబ్బంది సూచనల మేరకు ఆందోళన విరమించారు ఈ సందర్భంగా కొంతమంది వికలాంగులు మాట్లాడుతూ ప్రభుత్వాలు వికలాంగులని చిన్న చూపుచూస్తున్నాయని తక్షణమే అర్హులైన వికలాంగులని అనేక విధాలుగా ఆదుకోవాలని, వేడుకున్నారు ,ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కమిటీ మద్దతు ఇవ్వగా, మండల%శీ%లో అన్ని గ్రామాల వికలాంగుల నాయకులు పాల్గొన్నారు

## క్రీడా పాఠశాలలలో ఐదవ తరగతి ప్రవేశాల కొరకు ఎంపికలు

### - ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణబీ మార్చి 25 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండలం2025-26 విద్యా సంవత్సరం క్రీడా పాఠశాలలలో ఐదవ తరగతి ప్రవేశాల కొరకు ఐ టి డి ఏ భద్రాచలం పరిధిలోని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గల గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు ఫైనల్ ఎంపికలు ఈనెల 26 నాడు బాలురకు క్రీడా పాఠశాల కిన్నెరసాని నందు,27 నాడు బాలికలకు క్రీడా పాఠశాల కాచనపల్లి యందు ఎంపికలు జరుగునని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఫైనల్ ఎంపికలకు ఎంపిక కాబడిన విద్యార్థులందరు ,ఇంకా ఎవరైనా విద్యార్థులు ఉన్నట్లయితే వారు కూడా డైరెక్టుగా ఫైనల్ ఎంపికలలో పైన తెలుపబడిన బాలురకు క్రీడా పాఠశాల కిన్నెరసానిలో,బాలికలకు క్రీడా పాఠశాల కాచనపల్లిలో ఫైనల్ ఎంపికలలో పాల్గొనవచ్చునని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి మీ యొక్క విద్యార్థులను :26-03-2025 ఉదయం బాలురు కిన్నెరసాని యందు 8:30 గంటలకు రిపోర్టు చేయగలరని,బాలికలు కాచనపల్లి క్రీడాపాఠశాలలో రిపోర్ట్ చేయగలరని ఆయన అన్నారు.

ఎంపికల కొరకు విద్యార్థులు

1) స్టడీ సర్టిఫికెట్
2) ఆధార్ కార్డు జిరాక్స్
3) పాస్ ఫొటోస్ -02
3) టీ షర్ట్ -షర్ట్ వెంట తీసుకొని రావాలని,డివిజనల్ స్థాయిలో బాలురు 296 బాలికలు,269 మొత్తం 565 మంది విద్యార్థులు పాల్గొన్నారని, విద్యార్థినీ విద్యార్థులు 1:2 రేషియో ఫైనల్ ఎంపికలో పాల్గొంటారని, ఈ విద్యార్థినీ విద్యార్థులను 9 రకాల బ్యాటరీ టెస్ట్ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు లోడిగా రామారావు,కురుసం వెంకటేశ్వర్లు హెచ్ ఎం ,క్రీడా పాఠశాల కాచనపల్లి,ఏ ఎస్ ఓ వెంకటనారాయణ,పిడి బాలసుబ్రమణ్యం వార్డెన్ శంకర్,కోచెస్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి నూతనంగా 7 మంది స్పెషలిస్ట్ వైద్యుల నియామకం

### - ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం
### -ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణబీ మార్చి 25 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి మరో కొత్త శోభను తీసుకువచ్చే విధంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్ల చొరవతో 7 మంది నూతన స్పెషలిస్ట్ వైద్యులను ప్రభుత్వం నియమించడం మణుగూరు ప్రజలకు శుభపరిణామం. గతంలో ఉన్న 6 మంది వైద్యులతో పాటు ఇప్పుడు మొత్తం 13 మంది వైద్యులు అందుబాటులో ఉండటంతో వైద్యసేవలు మరింత మెరుగుపడనున్నాయి. మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నియమితులైన వైద్యుల వివరాలు:లి నూతనంగా నియమించబడిన స్పెషలిస్ట్ వైద్యులు -

7 గైనకాలజిస్ట్ %- 2
% అనస్థీషియాలజిస్ట్ %- 2
% పిల్లల వైద్యుడు %- 1
% జనరల్ ఫిజీషియన్%- 1
% స్కానింగ్ వైద్యుడు %- 1
%గతంలో ఉన్న వైద్యులు - 6
ఎం.బి.బి.ఎస్ వైద్యులు %- 5
%డెంటల్ వైద్యుడు (బీడీఎస్) %-% 1 లిమొత్తం వైద్యులు: 13లి మణుగూరు ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ



ఆసుపత్రిని మరింత బలోపేతం చేసేందుకు తీసుకున్న ఈ నిర్ణయానికి స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మహిళలు, గర్భిణీ స్త్రీలు, పిల్లల కోసం ప్రత్యేక వైద్యుల నియామకం ఎంతో ప్రయోజనకరంగా మారనుంది. అత్యవసర వైద్య సేవలకు అవసరమైన అనస్థీషియాలజిస్ట్, జనరల్ ఫిజీషియన్, స్కానింగ్ వైద్యుల సేవలు అందుబాటులోకి రావడం ప్రజలకు మరింత మేలు చేయనుంది. ఈ సందర్భంగా మణుగూరు ప్రజలు తమ తరఫున శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేయాలని, వైద్యుల సంఖ్యను మరింత పెంచాలని కోరుతున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని మెరుగైన వైద్య సదుపాయాలు మణుగూరులో అందుబాటులోకి రావాలని ప్రజలు ఆశిస్తున్నారు.

## జర్నలిస్టుల వంట వార్పు కార్యక్రమానికి సిపిఐ సంఘీభావం

### - అర్హులైన జర్నలిస్టులంకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తాం - సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణబీ మార్చి 25 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,కొత్తగూడెం పట్టణంలో జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను కేటాయించాలని చేస్తున్న వంట వార్పు కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా సంఘీభావం తెలిపారు.అనంతరం మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ ఎమ్మెల్యే కూనంనేని తో మాట్లాడి ఇళ్ల స్థలాలను కేటాయిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు,దుగ్గిరాశి వెంకన్న,మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ జములయ్య, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గెద్దాడ నగేష్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్,భూక్య శ్రీనివాస్,యూసఫ్ ,నాయకులు పిడుగు శ్రీనివాస్,సుధాకర్,సిపిఐ నాయకులు అజీజ్,,అజయ్ ,సిపిఐ జిల్లా ఆఫీస్ కార్యదర్శి సుధాకర్,సిపిఐ పట్టణ నాయకులు బ్యాండ్ దుర్గా,తదితరులు పాల్గొన్నారు

## బి టి పి ఎస్ పై తప్పుడు ఆరోపణలు . ఖండించిన దమ్మక్కపేట సాంబయ్య గూడెం గ్రామస్తులు

### - మాజీ సర్పంచ్ కాయం తిరుపతమ్మ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణబీ మార్చి25 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లోని స్నేహ గార్డెన్స్ లో మంగళవారం ఉదయం మాజీ సర్పంచ్ కాయం తిరుపతమ్మ రైతులు, గ్రామస్తులతో మీడియా సమావేశం నిర్వహించారు. తిరుపతమ్మ మాట్లాడుతూబి టి పి ఎస్ మాకు అండగా ఉంటూ మా గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నారని,గడచిన నాలుగు సంవత్సరాలుగా బి టీ పి ఏస్ సి ఏస్ ఆర్ నిధుల ద్వారా చిక్కుడు గుంట, దమ్మక్కపేట గ్రామాలలో సి సి రోడ్లు మణుగూరు నుండి బయ్యారం వరకు వీధి దీపాలు ఏర్పాటు చేశారని తెలిపారు.అంతేకాకుండ సాంబయ్య గూడెం గ్రామాలలో ఉన్నటువంటి పేరంటాల చెరువు తూము పాడైపోయి, 2024 వర్షాకాలంలో చెరువులోని నీరు వృథాగా పోతుంటే, మా గ్రామస్తులు, రైతుల విన్నపం మేరకు బిటిపిఎస్ అధికారులు త్వరితగతిన స్పందించి , తూమును మూసివేసి పేరంటాల చెరువు నీటి మీద ఆధారపడి సాగుచేసుకుంటున్న రైతులకు ఎంతో సహాయిపడ్డారన్నారు. మరల యాసంగి పంటలకు నీరు లేకపోవడంతో మూసేవేసిన తూమును తెరచి రైతుల పంటలు ఎండిపోకుండా రైతులు నష్టపోకుండా చుడాలని తెలుపగా తూమును తెరచి రైతుల పంటలకు నీటిని అందించి పంట నష్టాన్ని అరికట్టారన్నారు. అలాగే పేరంటాల చెరువు తూము ద్వారా బయ్యారం వైపు వెళ్ళు పంట కాలువల పూడిక తీత పనులు ప్రతి సంవత్సరం నిర్వస్తున్నారని తెలిపారు.ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు మరియు పరిస ప్రాంత గ్రామప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్న బి టి పి ఎస్ కర్మాగారం మీద కొంతమంది నాయకులు రాజకీయ దురుద్దేశంతో మోసపూరిత ప్రకటనలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అటువంటి తప్పుడు ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ కాయం తిరుపతమ్మ, షేక్ మురుసుద్దీన్, శోభన్ బాబు, వెంకట నరసయ్య, వంగ కృష్ణయ్య, రామయ్య, మాటూరి నారాయణ, మడి రాము, వెంకన్న, సబ్బతి నరసయ్య, లింగయ్య, గిరిబాబు, కుమారస్వామి, భాస్కర్, సుధాకర్, అలవాల రమేష్ రైతులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనులలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

### - ప్రతి కుటుంబం 100 రోజుల పనిదినాల్ని పూర్తి చేసుకోవాలి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ,మార్చి 25 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం లో జరుగుతున్న పలు ఉపాధి హామీ కూలి పనులను కలెక్టర్ స్వయంగా వెళ్ళి పరిశీలించారు.కూలీలతో కలిసి పలుగు పార పట్టి మట్టి తవ్వి పోశారు.మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ టేకులపల్లి మండలం బోడు గ్రామపంచాయతీ నందు జరుగుచున్న రైతు సమ్మయ్య ఫారం పొండు పనిని పరిశీలించి కూలీలతో పాటు సరదాగా పనిచేసినారు.అనంతరం పక్కన జరుగుతున్న రహదారి నిర్మాణం పనిని పరిశీలించి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ప్రతి కుటుంబం 100 రోజుల పనిదినాల్ని పూర్తి చేసుకోవాలని, ప్రతిరోజు ప్రతి కూలి 300 రూపాయలు కొలతల ప్రకారం పని చేసుకోవాలని ఎక్కువ గంటలు పని చేయాలని,ఎండాకాలం దృష్ట్యా ఉదయాన్నే ఉపాధి పనులకు హాజరయ్యి పని చేసుకోవాలని కూలీలకు సూచించారు.రైతులు రాబోయే రోజులలో నీటి ఎద్దడి దృష్ట్యా అందరూ ఫారం పా%శీ%డు నిర్మాణాలను పెద్ద ఎత్తున నిర్మించుకోవాలని,ఎక్కువ ఆదాయం వచ్చే మునగ పంటల సాగును చేపట్టాలని రైతులకు



తెలిపారు.ముగ్గురు రైతులు యాదగిరి, రవి శ్రీను లు సాగు చేస్తున్న 6 ఎకరాల మునగ తోట సాగును పరిశీలించి రైతులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం ఎర్రాయి గూడెం గ్రామపంచాయతీ నందు ఉపాధి హామీ పథకంలో నూతనంగా నిర్మించిన రెండు పశువుల షెడ్లను గూగులత్ శాంతి ,బీమ్లు షెడ్ లను పరిశీలించి వీటిని పశువుల కొరకు సద్వినియోగం చేసుకోవాలని రైతులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన , ఎంపీడీవో జి. రవీందర్, ఎంపీఓ గాంధీ ,ఏవో అన్నపూర్ణ, ఏపీవో శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య, టిఏ ఈశ్వరి,ఎఫ్ఏ లు కార్యదర్శిలు,ఇతర శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పెట్టుకొని బతుకుతున్న గ్రామస్తులు



### - దుమ్ము ధూళితో రాజపేట గ్రామం
### - న్యాయం చేయాలంటూ రోడ్డుపై ధర్నా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణబీ మార్చి 25 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రాజుపేట గ్రామంలో బొగ్గు లారీలు ఇసుక లారీలు చేయబట్టి ఈ గ్రామంలో ఉండలేకపోతున్నామని దుమ్ము ధూళితో చర్మవ్యాధులు వస్తున్నాయని బ్లాస్టింగ్ తో గోడలు బీటలు వారుతున్నాయని, ఇల్లు ఎప్పుడు కూలుతాయో తెలియదని బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నామని రోడ్డు మీద నడవాలంటేనే భయంగా ఉందని కోళ్ళు, బర్లు, మేకలు చాలా చనిపోయాయని అనారోగ్యానికి గురవుతున్నామని అధికారులు పట్టించుకోవాలని, ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని, మా గ్రామాన్ని ఇక్కడి నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించాలని ఈరోజు రోడ్డుపై గ్రామస్తులంతా నిరసన తెలిపారు..

## శక్తి సదన్ కేంద్రంను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మార్చి 25 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,విద్యానగర్ కాలనీ శక్తి సదన్ కేంద్రం ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి మంగళవారం సందర్శించారు. వివక్షకు గురైన మహిళలు,నిరాధారణకు గురైన మహిళల కోసం ఏర్పాటు చేసిన శక్తి సదన్ హెూమ్స్,సఖి కేంద్రాలను సజావుగా నడపాలని తెలిపారు.ఆశ్రయం, ఆహారం, దుస్తులు, వైద్యం, సంరక్షణ వంటి ప్రాథమిక అవసరాల కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని న్యాయమూర్తి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి నిరాధారణకు గురైన మహిళలు,బాలికల సమస్యలను తెలుసుకొని వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు.అనంతరం వన్ స్టాప్ సఖి



సెంటర్,బూడిద గడ్డలో ఉన్న స్నేహలత సంధ్యలత పిల్లల అనాధాశ్రమంను సందర్శించి అక్కడ పిల్లలకు,వృద్ధులకు అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు,శక్తి సదన్ నిర్వాహకులు సత్యనారాయణ రెడ్డి, రాజేశ్వరి, ప్రభావతి, సఖి సెంటర్ అడ్మిన్ శుభశ్రీ, పారాలీగల్ వాలంటీర్ బి. రాజమణి తదితరులు పాల్గొన్నారు.